


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 10, పేజీలు - 08

శుక్రవారం, మే 3, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

### లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్

# అయిపోయింది

## - ఇప్పుడు ఓటు జిహాద్



**గాంధీనగర్ (ప్రశ్న న్యూస్)** ప్రస్తుతం దేశంలో సార్వత్రిక ఎన్నికల సమరం సాగుతోంది. బీజేపీ నేతృత్వంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి ఓ వైపు వివిధ పార్టీలతో కలిసి ఏర్పడిన ఇండియా కూటమి మరోవైపు ఎన్నికల సంగ్రామంలో పోటీ పడుతున్నాయి. ఈ క్రమంలోనే ఇప్పటికే 2 దశల పోలింగ్ పూర్తి కాగా మిగిలిన విడతలకు కూడా సమయం ఆసన్నమవుతోంది. ఈ నేపథ్యంలోనే పార్టీలు, నేతలు తమ ప్రచారాన్ని తారస్థాయికి తీసుకెళ్లాయి. ఇక ప్రచారంలో భాగంగా మాటల తూటాలు పేలుతున్నాయి. ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్న అఖిలేష్ యాదవ్ నేతృత్వంలోని సమాజ్ వాదీ పార్టీకి

6లో

# బీఆర్ఎస్ మూలాలపై గురి పెట్టనున్న రేవంత్

## - బీఆర్ఎస్‌ను కోలుకోకుండా చేయాలని రేవంత్ ప్లాన్.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** లోక్‌సభ ఎన్నికలు కాగానే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ గట్టిగా ఆశలు పెట్టుకుంది. పది నుంచి పన్నెండు సీట్లు వస్తాయని అనుకుంటున్నారు. కానీ వాస్తవ అంచనాలు ఎలా ఉంటాయో తెలియదు. ఆ ఫలితాలు ఎలా ఉన్నా వెంటనే మరో సవాల్ ను ఎదుర్కోవడానికి రెడీ కావాల్సిందే. అవే స్థానిక ఎన్నికలు. లోక్ సభ ఎన్నికలు అయిపోగానే స్థానిక ఎన్నికలు పూర్తి చేసి పాలనపై దృష్టి పెట్టాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు.

### బీఆర్ఎస్ కింది స్థాయి క్యాడర్ పై గురి

లోకల్ పోల్స్ కూడా పూర్తి చేసి వెంటనే పాలనపై పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరిస్తామని రేవంత్ రెడ్డి పదే పదే చెబుతున్నారు. అందుకనుగుణంగా అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో గెలవటం ద్వారా వచ్చిన జోష్, ప్రస్తుత లోక్‌సభ ఎలక్షన్లలో అత్యధిక సీట్లలో గెలుస్తామనే విశ్వాసం వెరసి అధికార పార్టీ, రాబోయే ఎన్నికలన్నింటిలో ఇదే హవాను కొనసాగించాలని భావిస్తోంది. కార్యకర్తలు, నాయకుల్లో నూతనోత్సాహాన్ని పెంచడంతో పాటు కాంగ్రెస్‌కు క్షేత్ర స్థాయిలో మరింత బలం ఇచ్చేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎన్నికలన్నీ వరసగా అయిపోతే ఆ తర్వాత పాలనపై పట్టు సాధించవచ్చని ఆయన భావిస్తున్నారు. ఈ క్రమంలోనే పంచాయతీ నుంచి పార్లమెంటు దాకా కాంగ్రెస్ ఆధిపత్యాన్ని కొనసాగించాలని ఆయన భావిస్తున్నారు. అందుకే లోక్‌సభ ఎన్నికలు కాగానే లోకల్ బాడీ ఎన్నికలను నిర్వహించాలంటూ సీఎం ఉన్నతాధికారులకు దిశా నిర్దేశం చేసినట్లుగా తెలుస్తోంది.

### ముగిసిన పంచాయతీ పాలక వర్గాల సమయం


రాష్ట్రంలో పంచాయతీ పాలకవర్గాల కాలపరిమితి గత ఫిబ్రవరి ఒకటితో ముగిసింది. గ్రామాల్లో ఇప్పుడు ప్రత్యేకాధికారుల పాలన నడుస్తోంది. అంటే పాలకవర్గాలు లేకుండానే పాలన నడుస్తతోంది. జూన్ మొదటి వారం లో లోక్ సభ ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుంది. ఐదు నెలలపాటు పాలకవర్గాలు లేకుండానే పంచాయతీలు కొనసాగనున్నాయి.

6లో

### రోదసీ నుంచి

# మిస్టరీ సందేశం

- 140 మిలియన్ల మైళ్ల దూరం నుంచి భూమికి లేజర్ సందేశం
- మార్స్, జూపిటర్ మధ్య ఉన్న సైకీ ఆస్టరాయిడ్
- గ్రహశకలంలో అత్యంత అరుదైన మూలకాలు
- భూమికి లేజర్ సంకేతాలు పంపిన స్పేస్ క్రాఫ్ట్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** విశ్వంలోని సుదూరం నుంచి భూమికి లేజర్ సందేశం వచ్చినట్టు అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా వెల్లడించింది. ఈ సంకేతం దాదాపు 140 మిలియన్ మైళ్ల దూరం నుంచి వచ్చినట్టు పేర్కొంది. అంతరిక్షంలోకి తాము పంపిన

6లో

### 'జగన్ కోసం సిద్ధం' అంటూ

# కొత్త కార్యక్రమానికి శ్రీకారం

- ఎన్నికల వేళ జగన్ కీలక నిర్ణయం
- ఇప్పటికే సిద్ధం, మేమంతా సిద్ధం కార్యక్రమాలు తీసుకువచ్చిన వైసీపీ
- ప్రతి ఇంటికీ వైసీపీ మేనిఫెస్టోను చేరవేయడమే ఈ కార్యక్రమ ఉద్దేశం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో ఎన్నికల సమరం హోరా హోరీగా మారుతోంది. కూటమి నేతలు జగన్ ను టార్గెట్ చేస్తున్నారు. చంద్రబాబు, పవన్, పురందేశ్వరి ప్రతీ సభలో జగన్ లక్ష్యంగా విమర్శలు చేస్తున్నారు. జగన్ తన ప్రచారం లో చంద్రబాబు లక్ష్యంగా వ్యాఖ్యలు

6లో

### వివేకా హత్యకేసు నిందితులోకవైపు

# ధర్మమొకవైపు

## - వైఎస్ షర్మిల సంచలనం

- వైఎస్ఆర్‌కు లక్ష్మణుడిలా వైఎస్ వివేకా
- సీబీఐ వద్ద అన్ని ఆధారాలున్నాయన్న షర్మిల
- అవినాష్ రెడ్డిని కాపాడుతున్న వైఎస్ జగన్
- సీబీఐ విచారణ జరుగుతుంటే జగన్ కు భయమెందుకు.?
- కొంగు చాచి ఓటు అడుగుతున్నానన్న షర్మిల



6లో

### మామ, అల్లుడు పాపాల భైరవుల్లా

# పీడిస్తున్నారు



## - విముక్తి కలగాల్సిందేనన్న రేవంత్ రెడ్డి

- నీలం మధుకు మద్దతుగా ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారం
- వెంకట్రామిరెడ్డి ఎక్కడి వాడు? ఏం చేశాడు? అని నిలదీత
- డబ్బులు చూసి కేసీఆర్ ఆయనకు టిక్కెట్ ఇచ్చారని విమర్శ
- పంద్రాగస్ట్ నాటికి రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానన్న ముఖ్యమంత్రి
- హరీశ్ రావు రాజీనామా తర్వాత సిద్దిపేట నుంచి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేను గెలిపించుకుంటామని వ్యాఖ్య
- సిద్దిపేట శనీశ్వరరావును పాతాళానికి తొక్కే బాధ్యత తనదే అన్న రేవంత్ రెడ్డి

**సిద్దిపేట (ప్రశ్న న్యూస్)** మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా సిద్దిపేటలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని బీఆర్ఎస్ నాయకులపై విమర్శల వర్షం కురిపించారు. ఎన్నాళ్లీ దొరతనమని ప్రశ్నించారు. 'ఎవడయ్యా ఆ వెంకట్రామిరెడ్డి? ఏ ఊరి వాడు? ఎక్కడి నుంచి వచ్చాడు? ఎవడు వాడు? ఎక్కడికి వచ్చిండు? ఎక్కడ నిలబడ్డాడు? ఏం చేసిండు మీకు? ఏం పెట్టిండి మీకు? మల్లన్న సాగర్‌లో ముంచినోడు కాదా? రంగనాయక సాగర్‌లో మిమ్మల్ని పాతరేసినోడు కాదా? వేలాదిమంది పోలీసులను దించి ఏటిగడ్డ, కిష్టాపూర్, మల్లన్నసాగర్ ప్రాంతంలో రైతులను బందిపోట్లను చూసినట్లు చూసి బందిపోట్ల దొంగల్లా రైతులకు బేడీలు వేసి పట్టుకొని పోలేదా? ఏటిగడ్డ కిష్టాపూర్, మల్లన్నసాగర్ రైతులు ఈ విషయం మరిచిపో యారనుకుంటున్నారా? కేసీఆర్,

6లో

# తప్పని నిరూపిస్తే జైలుకు వెళ్తా

- ఆ వాట్సప్ చాట్ తప్పని నిరూపిస్తే, చంచల్‌గూడ జైలుకు సిద్ధమన్న కేటీఆర్
- శ్రీరాముడి ఫొటోతో ప్రచారం చేస్తున్న అరుణ్ గోవిల్‌పై చర్యలు లేవన్న కేటీఆర్
- మతవిద్వేషాలు రెచ్చగొడుతున్న మోదీ, అమిత్ షాలకు నోటీసులు జారీ చేయడం లేదన్న మాజీ మంత్రి
- ఈసీ బీజేపీ కనుసన్నుల్లో నడుస్తోందని ఆరోపణ
- ఎన్నికలు సక్రమంగా జరగడం లేదంటూ కేటీఆర్ విమర్శలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ తెలంగాణలో రాజకీయం రసవత్తరంగా మారింది. ఓవైపు ఎన్నికల హడావుడి జోరందుకోగా మరోవైపు నీటికొరతతో జనాలు ఇబ్బంది పడుతున్నారు. ఈ క్రమంలోనే ఉస్మానియా యూనివర్శిటీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న నీటి కష్టాలు ఇప్పుడు రాజకీయ రంగు పులుముకున్నాయి. నీటికొరత కారణంగా హాస్టళ్లు, మెస్‌లు మూసేస్తున్నామంటూ చీఫ్ వార్డెన్ ఓ ప్రకటన విడుదల చేయగా అదే విషయంపై స్పందించిన బీఆర్ఎస్ నేత క్రిశాంక్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా క్రిశాంక్ అరెస్టును తీవ్రంగా ఖండించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. గతేడాది కేసీఆర్ ప్రభుత్వంలోనూ ఇలాంటి నోటీసులే వచ్చాయంటూ సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేయగా దానిపై కేటీఆర్ స్పందించారు. అయితే..

6లో

### ఫోన్ ట్యాపింగ్ కేసు

# నీరుగార్చేశారు

- పెద్దల ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు రాధాకిషన్ రావు చెప్పారన్న బీజేపీ నేత
- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో కేసీఆర్, కేటీఆర్‌లకు సంబంధం ఉందని ఆరోపణ
- రేవంత్ సర్కార్‌పై బండి సంజయ్ తీవ్ర ఆరోపణలు

6లో



### తెలంగాణకు కాంగ్రెస్

# 'స్పెషల్ మేనిఫెస్టో'

- నేడు విడుదల చేయనున్న రేవంత్ రెడ్డి
- ఆరు గ్యారంటీల తరహాలోనే మేనిఫెస్టో
- మేనిఫెస్టోపై అన్ని వర్గాల్లో ఉత్కంఠ

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ఇది వరకే విడదల చేసిన సంగతి తెలిసిందే. 'పాంచ్ న్యాయ్, పచ్చీస్ గ్యారెంటీ'ల పేరుతోమేనిఫెస్టో విడుదల చేయగా సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసింది. తెలంగాణ, కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అధికారాన్ని కట్టబెట్టటంతో లోక్‌సభ ఎన్నికల్లోనూ హస్తం పార్టీ వాటినే కొనసాగించింది. యువత, మహిళలే లక్ష్యంగా చేసుకుని రూపొందించిన మేనిఫెస్టోలో సామాజిక సంక్షేమ పథకాలతో పాటు 25 గ్యారంటీలను హస్తం పార్టీ చేర్చింది. కాగా, పార్లమెంట్ ఎన్నికల వేళ కాంగ్రెస్ హైకమాండ్ తెలంగాణకు ప్రత్యేక మేనిఫెస్టో విడుదల చేయనుంది. నేడు ఉదయం 11 గంటలకు తెలంగాణ స్పెషల్ మేనిఫెస్టోను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేయనున్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే తెలంగాణకు ఏం చేయనున్నారో సీఎం రేవంత్ వివరించనున్నారు. రాష్ట్ర విభజన హామీలు, ప్రత్యేక కారిడార్లు, రహదారులు, రైల్వే లైన్లు, ఇంటర్నేషనల్ స్కూళ్లకు

6లో

### జగన్‌లాంటి వాడు

# ఇంట్లో ఉంటే ఇబ్బంది లేదు

- కడపలో భారీ రోడ్ షో, హాజరైన చంద్రబాబు
- జగన్ ను తాను ముద్దుగా సైకో అని పిలుచుకుంటానని వెల్లడి
- 45 ఏళ్లలో ఇలాంటివాడ్ని ఎక్కడా చూడలేదన్న టీడీపీ అధినేత
- నవరత్నాలపై విమర్శనాస్త్రాలు



**కడప (ప్రశ్న న్యూస్)** కడపలో గురువారం టీడీపీ అధినేత చంద్రబాబు భారీ రోడ్ షో నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ జగన్ ను తాను ముద్దుగా సైకో అని పిలుచుకుంటానని వెల్లడించారు. ఎందుకంటే ఈ వ్యక్తి ఒక అహంకారి నేను రాజశేఖర్ రెడ్డిని చూశాను, 45 ఏళ్లు రాజకీయాలు చేశాను ఇలాంటి వ్యక్తిని మాత్రం ఎప్పుడూ చూడలేదు

6లో

## వేసవికాలంలో త్రాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం.

**మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమాదేవి**





**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపూరి, కూచిరాజ్ పల్లి, శ్రీ రామ్ నగర్ తో పాటు పలు వార్డులలో పర్యటించి అక్కడ సమస్యలు తెలుసుకొని నీటి కొరత రాకుండా ముందస్తు నివారణ చర్యలు తీసుకోవడం కొరకు వాటర్ టాంకర్స్, బోర్స్, మొదలగు వాటిని గుర్తించి వెను వెంటనే మరమ్మతు పనులను పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున్, మిషన్ భగీరథ అసిస్టెంట్ ఇంజ నీర్ వంశీ, మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి పర్యటించారు. రానున్న రోజుల్లో ఎండ తీవ్రత పెరగనున్న నేపథ్యంలో ఎటువంటి త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని నిరుపయోగంగా ఉన్న బోర్లను వాడకంలోకి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో , వార్డు కౌన్సిలర్లు శ్రీపతి బానయ్య కుర్ర లింగయ్య, నక్క నాగేంద్ర - శంకర్, వి. కే. రవి, లక్ష్మి - సమ్మయ్య మున్సిపల్ సిబ్బంది పాల్గోన్నారు.

## కమాన్పూర్ గ్రామములో విస్తృతంగా చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గడ్డం వంశీని గెలిపించాలని ప్రచారం చేసిన ఐ ఆర్ బి రాజు



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని నియోజకవర్గం రామగిరి కమాన్ పూర్ మండలాలలోని గ్రామపంచాయితీలు లొంకాకేసారం రొంపికుంటలో గడ్డం వెంకటస్వామి (కాకా) మనుమడు, చెన్నూర్ శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకట స్వామి తనయుడు పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశి క్రిష్ణ కు మద్దతుగా మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలను గడప గడప, ఇళ్లు ఇళ్లు తిరుగుతూ చేతి గుర్తు ఆరు గ్యారంటీల అవశ్యకతను కాంగ్రెస్ పార్టీ ప్రాముఖ్యతను ఓటర్లను చైతన్య పరుస్తూ ప్రజలకు నిత్య జీవితంలో అవసరాల వినియోగం కోసం ఉపాధి కల్పన, విద్యా, వైద్య ఆరోగ్యం అందుబాటులోకి తెస్తాడని, పెద్దపల్లి లోక సభ స్థానాన్ని ఆయా రంగాలలో అభివృద్ధి పరుస్తాడని తెలుపడం జరిగినది.ఈ కార్యక్రమంలో సామాజిక రాజకీయ విశ్లేషకులు ఐ ఆర్ వి రాజు, సామాజిక సేవా కార్యకర్త జాతీయ విశిష్ట సేవా రత్న అవార్డు గ్రహీత దార మధు, మాల మహానాడు కమాన్ పూర్ మండలం అధ్యక్షులు గోషిక లింగయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు , కొంకటి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు కాంగ్రెస్ పట్ల విశ్వాసం కోల్పోయారు

- నాలుగు నెలల్లోనే మీ బండారం బయటపడింది
- అమలు కాని హామీలు ఇచ్చి గద్దెనెక్కారు
- ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారు
- బిజెపికి మరొకసారి అధికారం ఇస్తే దేశం సర్వనాశనం
- కాంగ్రెస్, బిజెపిపై విరుచుకుపడ్డ పార్లమెంట్ ఇంచార్జ్ దూదిమెట్ల బాలరాజ్



**షాద్నగర్ (ప్రశ్న న్యూస్)** రాబోయే పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా షాద్నగర్లో గురువారం బి ఆర్ ఎస్ పార్లమెంట్ ఇంచార్జ్ దూదిమెట్ల బాలరాజ్, స్థానిక మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయిన దొంగ రేవంత్ రెడ్డి అని తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ వచ్చింది మార్పు తెచ్చింది అని అంటున్నారు.

అది వాస్తవమేనని ప్రజలు గ్రహించారు కాంగ్రెస్ పార్టీ వచ్చింది కల్యాణ లక్ష్మి పోయింది, కాంగ్రెస్ పార్టీ వచ్చింది దళిత బంధు పోయింది, కాంగ్రెస్ పార్టీ వచ్చింది బీసీ బందు పోయింది అని ప్రజలు అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. మీరు ఇచ్చిన హామీలలో ఎన్ని నెరవేర్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి గత ఎన్నికల్లో ఏ స్థానంలో ఉన్నాడో ఈ ఈసారి కూడా అదే స్థానానికి పరిమితమవుతాడని అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే గల్లీలో కనిపిస్తాడు తప్ప మరెప్పుడూ కనిపించడు, ఎప్పుడు ఢిల్లీలో చక్కర్లు కొడుతూ ఉంటాడని ఎద్దేవా చేశారు. తమ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి పై చర్చకు సిద్ధమని సవాలు విసిరారు. బిజెపికి ఓటు వేస్తే దేశం సర్వనాశమవుతుందని అటువంటి మతతత్వ పార్టీకి ఓటు వేయవద్దని ఓటర్ మహాశయులను వేడుకుంటున్నామని అన్నారు.

రాముడిని అడ్డం పెట్టుకొని ఓట్లు అడిగే బీజేపీ నాయకులు ప్రజలలో విద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బం గడుపుకునే వాళ్ళకి ఓట్లు వేసి గెలిపిస్తే మన భవిష్యత్తును మనమే అంతమొందించుకునే వాళ్ళం అవుతాం అని అన్నారు. తమ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డికి ఓటు వేసి మరొకసారి గెలిపించవలసిందిగా కోరుతున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజ్, నారాయణరెడ్డి, మహిళా నాయకులు రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కే సిపిఎం పార్టీ మద్దతు



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథనిలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ తో కలిసి సిపిఎం పార్టీ ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఇండియా కూటమిలో భాగంగా సిపిఎం పార్టీ కాంగ్రెస్ పార్టీ కి మద్దతు ఇవ్వడాన్ని హర్షం వ్యక్తం చేశారు. ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కి గెలుపు కోసం సిపిఎం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.అనంతరం సిపిఎం పార్టీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి వై. యాకయ్య మాట్లాడుతూ మతతత్వ బిజెపి పార్టీని ఓడించడానికి ఇండియా కూటమిలో భాగంగానే కాంగ్రెస్ పార్టీకి సిపిఎం మద్దతిస్తుందని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కులం,మతం ప్రాంతం ,దేవుడి పేరుతో రాజకీయాలు చేస్తూ దేశ ప్రజల మధ్యన అనైక్యతను సృష్టిస్తుందని విమర్శించారు.బిజెపి ప్రభుత్వం వలన భారత రాజ్యాంగానికి ప్రమాదం పొంచి ఉందని బిజెపి నాయకులు అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని బహిరంగంగానే ప్రకటన చేస్తున్నారని అన్నారు. ప్రజల హక్కుల కోసం ప్రశ్నించినటువంటి మేధావులను ఉద్యమకారుల, ప్రొఫెసర్ల పై ఉప చట్టాలు ఉపయోగించి జైల్లో పెడుతుందని బిజెపిపై మండిపడ్డారు. మతతత్వ బిజెపి పార్టీని ఓడించి గడ్డం వంశిని గెలిపించడానికి సిపిఎం పార్టీ శ్రేణులు కృషి చేస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీలు జిల్లా కార్య వర్గ సభ్యులు ఎర్రవెల్లి ముత్యంరావు, ఏ. మహేశ్వరి జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల కుమారస్వామి, బూడిద గణేష్, నాయకులు ఆర్ల సందీప్, వేల్పుల సురేష్, గొర్రె%శీ%కల సురేష్, ఇరుగురాల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో సింగిలి విండో డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ లో చేరికలు.



**మంథని ( ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఐటీ. పరిశ్రమల. శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథని లో మంథని మండల సింగల్ విండో డైరెక్టర్లు లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, గడ్డం పోశం. ఎగ్లాస్పూర్ గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు శ్రీనివాస్. మాజీ ఎంపిటిసి సభ్యులు భీముని వెంకటస్వామి.తో 15 మంది టిఆర్ఎస్ పార్టీ నుండి మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూసి ఆ పార్టీలో చేరినట్లు డైరెక్టర్లు కోరినారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కాకతీయ స్కూల్ విద్యార్థిని విద్యార్థులను అభినందించిన రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని మండలనికి చెందిన కాకతీయ స్కూల్ విద్యార్థులు మొన్న వెలువడినటువంటి పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచగా 10/10 సాధించిన జె . సూర్య మణిదీప్ ఎం. అశ్విత. వి. హారిక. వి. శ్రీవిన్య గార్లకు ఈరోజు తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు శాలువాతో సన్మానం చేసి అభినందించారు ఇంకా ఎన్నో ఉన్నతమైన శిఖరాలు అధిరోహించాలని తెలియజేశారు మీరు చదువుకున్న పాఠశాలకు తల్లిదండ్రులకు ఈ ప్రాంతానికి ఈ జిల్లాకు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని గడ్డం వంశీ విద్యార్థులను అభినందించాడు పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు

## అరుణమ్మని గెలిపిద్దాం... బిజెపికి అండగా నిలబడదాం

- కేంద్రంలో బిజెపి రావాలంటే కమలం పువ్వుకు ఓటేద్దాం
- మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్కు బుద్ధి చెబుదాం
- బిజెపిని ఆశీర్వదించి కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేద్దాం
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



**నందిగామ (ప్రశ్న న్యూస్)** గత అసెంబ్లీ ఎన్నికలలో గరిడీ మాటలు చెప్పి అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను ఏమరపాటుకు గురిచేసి కాంగ్రెస్ అధికారం చేసేకిచ్చుకుందని, కాంగ్రెస్ చేసిన మోసం ప్రజలకు అర్థమైందని కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని గురువారం నందిగామ మండలంలో ని మేక కూడా, రంగాపూర్, అప్ప రెడ్డి గూడా, ఈదులపల్లి, మామిడిపల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహిస్తూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఈసారి ప్రజలు బిజెపిని ఆశీర్వదించి మళ్లీ ప్రధానిగా నరేంద్ర మోడీని ఎన్నుకునే విధంగా కమలం పువ్వుకు ఓటు వేసి అరుణ గారిని గెలిపించవలసిందిగా కోరారు. గత పది సంవత్సరాల పాలనలో ఒక్క తప్పునైనా చూపించగలరా అని ప్రశ్నించారు. నిస్వార్థమైన పాలన కేవలం బిజెపితోనే సాధ్యమని, దేశ ప్రగతికి కట్టుబడి ఉన్న పార్టీ బిజెపి అని, ప్రపంచ స్థాయిలో భారత దేశ కీర్తి ప్రతిష్టలు ఎన్నోరెట్లు పెరిగిందని దానికి కారణం నరేంద్ర మోడీ పాలనని అన్నారు. ముచ్చటగా మూడోసారి బిజెపికి అధికారాన్ని అందిద్దామని ప్రజలను కోరారు. ప్రతి ఒక్కరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి డీకే అరుణ గారిని భారీ మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరుతున్నానని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ

- అభివృద్ధి కి అడ్డుపడుతున్న పార్టీలను అంతముందిద్దాం
- కేంద్రంలో కాంగ్రెస్ రాష్ట్రంలో కాంగ్రెస్: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి, కేశంపేట "జేజమ్మ"



**కొత్తూరు (ప్రశ్న న్యూస్)** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కొత్తూరు మండలంలోని గుడితాండ మల్లాపూర్ పెద్దగుట్ట తండాలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి కేశంపేట జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి మాట్లాడుతూ బి ఆర్ ఎస్ బిజెపిలపై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రానికి శనిల దాపరిచారని అభివృద్ధికి అడుగడుగున అడ్డుపడుతున్నారని విరుచుకుపడ్డారు. గత పది సంవత్సరాలలో తమరు చేసిన పరిపాలనకు విసిగిపోయిన ప్రజలు మీకు బుద్ధి చెప్పి పక్కన కూర్చోబెట్టారని ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలని హితువు పలికారు. మీరు అభివృద్ధి చేసి ఉంటే ప్రజలు మాకు అవకాశం ఇచ్చే వాళ్ళు కాదని అన్నారు.

ఎవరికి ఎలా ఎప్పుడు బుద్ధి చెప్పాలో ప్రజలకు తెలుసని, 9 నెలల సంవత్సరాలు పరిపాలించి ఇచ్చిన హామీలను నెరవేర్చని మీరు నాలుగు నెలల లోనే హామీలను నెరవేర్చాలని అడగడం మీ సంస్కారహీనానికి నిదర్శనమని అన్నారు. అధికారం పోవడంతో ఏం చేయాలో అర్థం కావడం లేదని ఏం మాట్లాడుతున్నారో కూడా అర్థం కావడం లేదని మీ మాటలు వింటూ ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఎంపీ అభ్యర్థి వంశీచందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి మన ముఖ్యమంత్రి గారికి మన జిల్లా తరపున బహుమానంగా ఎంపీ సీట్ ఇద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సేవకు ప్రజలందరి భాగస్వామ్యం అవసరం

**మధర్ డ్రీమ్ ఫౌండేషన్ ఇండియా సేవలు అభినందనీయం**

**మినరల్ వాటర్ చలివేంద్రాన్ని ప్రారంభించిన గూడూరు డీఎస్పీ సూర్య నారాయణ రెడ్డి**



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)** ప్రజా సేవకు ప్రజలందరి భాగస్వామ్యం ఎంతో అవసరమని, విద్య,వైద్య,ఆరోగ్య రంగాల్లో సమాజానికి స్వచ్ఛంధ సేవ సంస్థలు చేస్తున్న సేవలు అభినందనీయమని గూడూరు డీఎస్పీ సూర్య నారాయణరెడ్డి అన్నారు.గూడూరు రెండో పట్టణ పరిధిలోని తిలక్ నగర్ నందు మధర్ డ్రీమ్ ఫౌండేషన్ ఇండియా స్వచ్ఛంద సేవ సంస్థ ఉడతా చెంచయ్య,భవానమ్మల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన మజ్జిగ, మినరల్ వాటర్ చలివేంద్రాన్ని గురువారం డీఎస్పీ సూర్య నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.మదర్ డ్రీమ్ ఫౌండేషన్ ఇండియా కో-ఆర్డినేటర్ ఉడతా శశి యాదవ్ ఆధ్వర్యంలో స్థానికులకు మజ్జిగ,మినరల్ వాటర్ ను డీఎస్పీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డిఎస్పీ సూర్య నారాయణ రెడ్డి మాట్లాడుతూ రూరల్ ప్రాంత ప్రజలు,వాహన దారులు,విద్యార్థులు ఎక్కువగా ప్రయాణం చేసే మార్గంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు అయితే వెనుకబాటు తనం అనేది సమాజంలో రూపుమాపుతుందన్నారు. యువత ఒక మంచి లక్ష్యంతో ముందుకు వెళితే ప్రతి విషయంలో విజయం సాధ్యమవుతుందన్నారు. మధర్



డ్రీమ్ ఫౌండేషన్ వేసవి కాలంలో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీర్చడం అభినందించ విషయమన్నారు.ప్రజలు వడ దెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రెండో పట్టణ సీఐ రవికిరణ్, ఎస్.ఐ సుబ్రమణ్యం రాజు ,ట్రస్టు కోఆర్డినేటర్ ఉడతా శశి యాదవ్, తిలక్ నగర్ మాజీ వార్డు సభ్యులు ఉడతా శరత్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు గౌస్ భాష, దొడ్డగ వేణు,పెద్ద రాజు, అన్నంరెడ్డి సుబ్బారెడ్డి, పానుగంటి రమేష్ బాబు, ముంగర శ్రీధర్ నాయుడు, అవినేని శ్రీనివాసులు నాయుడు, కాళే బాబు,పూజారి నారాయణ,దాసరి రాజేంద్ర ప్రసాద్ ట్రస్టు సభ్యులు హర్ష రెడ్డి, షమీర్, కొండా సౌజన్య, మమత, మహాలక్ష్మి, తిలక్ నగర్ ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా సంజీవయ్య నుగెలిపించండి ..!!

- జేసీఎస్ కన్వీనర్ వైకాపా యువ నాయకులు ఖాదర్ బాషా
- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కొండూరు దామోదర్ రాజు
- నవరత్నాల సృష్టికర్త, సంక్షేమ ప్రదాతను మరోసారి ముఖ్యమంత్రిని చేద్దాం
- సంజీవయ్య ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం
రాచపాళెం ప్రచారంలో దూసుకెళ్తున్న వైకాపా నాయకులు
- సంజీవయ్యకు మద్దతుగా రాచపాళెం గ్రామంలో
జోరుగా వైకాపా ఇంటింట ప్రచారం



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)** సీఎం జగనన్నఆశీస్సులతో సూళ్లూరుపేట నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగావైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న కిలివేటి సంజీవయ్యకు,కు తిరుపతి నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మద్దిల గురుమూర్తి కి మద్దతుగా ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తూ ప్రజల మద్దతును కోరుతున్నారు. రాచపాళెం గ్రామంలో నిర్వహిస్తున్న వైకాపా ప్రచార కార్యక్రమానికి ప్రజలు నాయకులకు నాయకులకు అపూర్వ స్వాగతం పలికారు.ఇంటింటికీ తిరుగుతూ జగనన్న చేసిన సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించారన్నారు. గత పాలనకు, జగనన్న పాలనకు తేడా గుర్తించి, గడప వద్దకే సంక్షేమం కావాలంటే జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని కోరారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా చేసుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జనరంజక పాలన సాగిస్తున్నారన్నారు. ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో ప్రభుత్వ పథకాలను నేరుగా అందించిన ఘనత వైస్సార్సీపీకే దక్కుతుందన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా అవినీతి రహితంగా ప్రభుత్వ పథకాలను అందించటం జరిగిందన్నారు. జగనన్న నేతృత్వంలో పారదర్శక పాలనను చూసి చంద్రబాబు నాయుడు ఓర్వలేకపోతున్నారన్నారు. రాష్ట్రంలో జగనన్న అందించిన సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. ప్రజలను మోసగించేందుకు వస్తున్న చంద్రబాబు నాయుడుకు ప్రజలు ఓటుతో బుద్ధి చెబుతారన్నారు. ఎన్ని కూటములతో వచ్చినా ప్రజల అండ ఉన్నంతవరకు జగనన్నని ఏమీ చేయలేరన్నారు. ఏ గ్రామానికి వెళ్లినా సంక్షేమ పథకాలు అందుతు న్నాయని రానున్న ఎన్నికలలో జగనన్నకు తమ ఓటు వేస్తామని ప్రజలు వారి సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు.మే 13 న జరగనున్న ఎన్నికల్లో వైసీపీ తరపున పోటీ చేస్తున్న కిలివేటి సంజీవయ్య కు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. గిరిజనులకు, బడుగు, బలహీలన వర్గాలకు సీఎం జగన్ చేస్తున్న మేలును ఎన్నడూ మరిచిపోకూడదని, మరిస్తే మనకే ఇబ్బందులు.. కష్టాలు వస్తాయి. ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ, బీసీల కోసం జగన్ కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు అని వారు తెలిపారు.రానున్న ఎన్నికల్లో మళ్లీ తెదేపాకు ప్రజలు గుణపాఠం చెప్పాలని జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఇటు గూడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలంటే వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య ను అత్యధికమైన మెజార్టీ తో గెలిపించాలని వారు ప్రజలను కోరారు. సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని ముచ్చటకు మూడోసారి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య గెలిస్తే సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని నంబర్ వన్ గా తీర్చిదిద్దుతారని ప్రజలకు ఏ కష్టం వచ్చినా అందుబాటులో ఉంటారని ప్రజల కోసం అహర్నిశలు శ్రమించే వ్యక్తి ఆలోచించే వ్యక్తి కిలివేటి సంజీవయ్య ఒక్కరే అని అన్నారు. తెదేపా నాయకుల కలబొలి మాటలు నమ్మి మోసపోవద్దని ఆయన ప్రజలకు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ వైకాపా యువ నాయకులు ఖాదర్ బాషా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కొండూరు దామోదర్ రాజు, సర్పంచ్ ముప్పాళ్ళ శారదమ్మ ,మనోహర్ రాజు, దేవరాజు, మురళి రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గా

# కనుమూరు హరిశ్చంద్ర రెడ్డి నియామకం

- కనుమూరు హరిశ్చంద్ర రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎనలేని సేవలు
- ట్రస్ట్ ద్వారా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు కోవిడ్ లో ఆక్సిజన్ అందించి వేల మంది ప్రాణాలు కాపాడిన హరిశ్చంద్ర రెడ్డి
- టిడిపి లో చేరిన నెలలోనే టిడిపి రాష్ట్ర కార్యదర్శి గా హరిశ్చంద్ర రెడ్డి నియామకం హరిశ్చంద్ర రెడ్డి కీ అభినందనలు వెల్లువ





**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)** తిరుపతి జిల్లా గూడూరు పట్టణానికి చెందిన కనుమూరు హరిశ్చంద్ర రెడ్డి నీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గా నియమిస్తూ మంగళవారం టిడిపి అధ్యక్షులు కింజరాపు అచ్చన్నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. హరిశ్చంద్ర రెడ్డి ఇటీవల వైసీపీ రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి పదవికి రాజీనామా చేసి వైసీపీ ప్రాథమిక సభ్యత్వనికి కూడా రాజీనామా చేసి వైసీపీ కీ గుడబై చెప్పి నెల్లూరు లో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ సియం టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చెరారు. కనుమూరు హరిశ్చంద్ర రెడ్డి సొంత ఊరు గూడూరు ఇక్కడే పుట్టి పెరిగి ఉన్నత చదువులు చదివి వ్యాపార, కాంట్రాక్టర్ లో రాణిస్తున్నారు. పుట్టిన ఊరు కోసం ఏదో చేయాలనీ తపన, ఊరును అభివృద్ధి చేయాలనీ సంకల్పం అందుకే కనుమూరు హరిశ్చంద్ర రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి తద్వారా కోట్లాది రూపాయలు తో ఎవ్వరూ ఊహించని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలు చెపట్టారు. అతి పురాతనమైన కోనేటి మిట్ట కోనేరు ను అభివృద్ధి చేసి గూడూరు ప్రజలకు అంకితం చేశారు.ట్రస్ట్ ద్వారా వాటర్ ట్యాంక్ లు ఏర్పాటు చేసి గూడూరు కు నీటి సమస్యలు ఏర్పడిన వెంటనే ట్యాంక్ లు ద్వారా నీటిని ఉచితంగా అందిస్తున్నారు. వైకుంఠ రధం ఏర్పాటు చేసి ఉచితంగా అంత్యక్రియలు చేస్తున్నారు. గ్రంధలయం ఏర్పాటు, మరుగుదొడ్ల ఏర్పాటు, విశ్రాంతి భావనాలు, దేవాలయలు అభివృద్ధి, కోనేరు లు అభివృద్ధి, ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టి గూడూరు శ్రీమంతుడు గా హరిశ్చంద్ర రెడ్డి కీర్తి పొందారు.

### -కోవిడ్ లో ఎనలేని సేవలు

కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో కనుమూరు హరిశ్చంద్ర రెడ్డి చేసిన సేవలు చరిత్ర లో నిలిచి పోయేలా సేవలు చేశారు. లక్షల రూపాయలు ఖర్చు చేసి బుధనం లో ఆక్సిజన్ ప్లాంట్ ను పునః ప్రారంభించి వేలాది మందికి ఆక్సిజన్ సిలెండర్ లు అందచేసి వేలమంది ప్రాణాలు కాపాడారు. గూడూరు నియోజకవర్గం వ్యాప్తంగా అన్నీ ప్రభుత్వ హాస్పటల్ ల్లో ఉచితంగా ఆక్సిజన్ సిలెండర్ లు ఏర్పాటు చేశారు.జర్నలిస్ట్ లకు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.పేదలకు నిత్యావసర సరుకులు అందజేశారు. పేద విద్యార్థుల చదువులకు ఆర్థిక సాయం అందజేశారు. ఇప్పటికి ట్రస్ట్ ద్వారా 500మంది పేద విద్యార్థుల ను చదివిస్తున్న గొప్ప సేవా మూర్తి హరిశ్చంద్ర రెడ్డి, ఇలా ఎన్నో సేవలు చేస్తూ గూడూరు ను అభివృద్ధి చేయాలంటే రాజకీయాల్లో ఉండాలని భావించి వైసీపీ లో చెరారు. కానీ అక్కడ కొన్ని పరిస్థితులతో వైసీపీ కీ దూరం అయ్యారు. ఇప్పుడు వేమిరెడ్డి దంపతులు తో టిడిపి లో చేరి పార్టీ కోసం శ్రమిస్తున్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి గా హరిశ్చంద్ర రెడ్డి బాధ్యత లు చేపట్టడం తో పలువురు ఆయన కు అభినందన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# కూటమి తోనే అభివృద్ధి సాధ్యం'

- ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు
- వైసిపి నుంచి జనసేన లోకి 50 కుటుంబాల చేరిక
- పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించిన జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు





**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)** వైసీపీలో దళితులకు ప్రాధాన్యత లేదని ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు అన్నారు. తిరుపతి జిల్లా గూడూరు పట్టణం అరుంధతి వాడలోని మాతమ్మ దేవస్థానం వద్ద జిల్లా వైసీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మరియు ఎమ్మార్పీఎస్ నాయకుడు వంగపూడి పెంచలయ్య అతని అనుచరులు సుమారు 50 కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీలో చేరిన ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మరియు ఎమ్మార్పీఎస్ నాయకుడు వంగపూడి పెంచలయ్య అతని అతని అనుచరుల మెడలో జనసేన పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షుడు తీగల చంద్రశేఖర్ జనసేన పార్టీ కండువాలు వేసి పార్టీలోనికి సాధారణంగా ఆహ్వానించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా ఎస్సీ ఎస్టీ అక్కచెల్లలు అన్నతమ్ముళ్ళు అని చెప్పే సిఎం జగన్ మోహన్ రెడ్డికి దళితుల సమస్యల పై చిత్తశుద్ధి లేదన్నారు. అధికారంలోకి వచ్చాక దళితులకు అందే 27 పథకాలు రద్దు చేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డిదేనన్నార. ఒక దళితున్ని చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబుకు వత్తాసు పలుకుతూ దళితులకు ద్రోహం చేస్తున్నారన్నారు. అనంతరం వంగపూడి పెంచలయ్య మాట్లాడుతూ తాను ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 30 సంవత్సరాల పైబడి తాము చేస్తున్న పోరాటానికి స్పందించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి బాసటగా నిలవాలని తన అనుచరుల్లో కొందరితో కలిసి నేడు జనసేన పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు .తాము జనసేన పార్టీ సిద్ధాంతాలతో పనిచేస్తూ మే 13వ తేదీ జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఎంఆర్పిఎస్ నాయకులు కుమార్, గోవిందు వినోద్,కంటిపల్లి పోలయ్య, పారి రామకృష్ణ, ఆలూరు హరి, చెవూరు వెంకట కృష్ణ, పవన్, కుబేష్, నరేంద్ర, పెంచలయ్య, మని, రాకేష్, దీపు, టీడీపీ నాయకులు కుంచం మల్లి, వెంకటేష్, బీజేపీ నాయకులు దాసరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురంలో హీరో వైష్ణవ్ తేజ్ ప్రచారం

**పిఠాపురం** పిఠాపురంలో జనసేన తరఫున హీరో వైష్ణవ్ తేజ్ ప్రచారం నిర్వహించారు. మామయ్య పవన్ కళ్యాణ్కు ఓటేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఆయనతో పాటు జబర్దస్త్ ఆర్టిస్టులు సుడిగాలి సుధీర్, గెటప్ శ్రీను రోడ్ షోలో పాల్గొన్నారు. కాగా ఇప్పటికే హీరో వరుణ్ తేజ్ పిఠాపురంలో ప్రచారం నిర్వహించారు.

## గోపాలపురంలో 2.4 కోట్ల నగదు స్వాధీనం

**కాకినాడ** తూ.గో.జిల్లా గోపాలపురం మండలం జగన్నాధపురం గ్రామ శివారులో ఏర్పాటుచేసిన అంతర్రాష్ట్ర చెక్పోస్ట్ వద్ద ప్రైవేట్ ట్రావెల్ బస్సులో భారీగా నగదు పట్టుబడింది. హైదరాబాద్ నుండి రాజమండ్రి వెళ్తున్న ప్రయివేట్ ట్రావెల్స్ బస్సు (శ్రీ రామాంజనేయ ట్రావెల్స్) కి చెందిన బస్సు లో ఎటువంటి అనుమతి లేకుండా సూట్ కేసులో తీసుకువెళ్తున్న రూ.2.4 కోట్ల నగదు ను పోలీసులు సీజ్ చేసారు. దేవరపల్లి సీఐ బాలా సురేష్, గోపాలపురం ఎస్సై కర్రి సతీష్ దర్యాప్తు చేస్తున్నారు...

## ఒక్క అవకాశం ఇవ్వండి

**ఖమ్మం** ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియం లో వాకర్స్ ను బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద రావు కలిసి ప్రచారం నిర్వహించారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి తనని గెలిపించాలని అభ్యర్థించారు. ఖమ్మం జిల్లా ప్రజలు అన్ని పార్టీలకు అవకాశం ఇచ్చారు తనకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. వాకర్స్ తో కలిసి వాకింగ్ చేస్తూ ఓటును అభ్యర్థించారరు.

## శుక్రవారం నెల్లూరుకు బాబు,పవన్

**నెల్లూరు** సార్వత్రి క ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు జనసేనాని పవన్ కళ్యాణ్ రేపు నెల్లూరులో పర్యటించనున్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురువారం పు సాయంత్రం 5:30 గంటలకు చంద్రబాబు పవన్ కళ్యాణ్ ఐఎఖీ పెట్రోల్ బంక్ నుండి రోడ్ షోలో పాల్గొంటారన్నారు. అనంతరం ఎఖీఅ సెంటర్ వద్ద ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తానన్నారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పవన్ కళ్యాణ్ అభిమానులు ఇతరులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న టిడిపి రెబల్ అభ్యర్థి ( స్వతంత్ర అభ్యర్థి)పరమట శ్యామ్ కుమార్

**కోనసీమ** ఒక్కఅవకాశం ఇవ్వండి అవినీతి రహిత సమాజం నిర్మిస్తా అంటూ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంనియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి పరమట శ్యామ్ కుమార్ అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా అమలాపురం రూరల్ మండలం బండారులంక లో ప్రజలను కలిసి విజల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు అడుగుఅడుగున మహిళలు హారతులతో శ్యామ్ కుమార్ కి ఘన స్వాగతం పలికారు. చేనేత కార్మికులు,ఓలుపు కార్మికులను కలిసి టిడిపి పార్టీలో జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ ఒక అవకాశం ఇచ్చి ఓటు వేసిగెలిపించాలని అమలాపురం నియోజకవర్గం ను అభివృద్ధి బాటలో నడిపిస్తానని శ్యామ్ కుమార్ తెలిపారు .అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి ఎన్నిక బ్యాలెట్ నమూనా పత్రాలను అందజేశారు.

## చంద్రబాబు-ఎంపీ బాలసౌరి సహకారంతో గుడివాడను అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్తాను

**- టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము**

**గుడివాడ** మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబుతో కలిసి వైసీపీ బీసీ నేతలను రాము టిడిపిలోకి ఆహ్వానించారు. వెనిగండ్ల రాము మాట్లాడుతూ గుడివాడలో అభివృద్ధి అనేది ఎక్కడ చూసినా శూన్యం, కనీసం ప్రజలకు సక్రమంగా త్రాగునీరు కూడా సరఫరా చేయలేని స్థితిలో ప్రభుత్వం. డబ్బు సంపాదించడం కోసమే కొడాలి నాని తన మంత్రి పదవిని, ఎమ్మెల్యే పదవిని వాడుకుంటున్నాడు.

అవకాశమున్న ప్రతి మార్గంలో డబ్బు దోచుకునీ, ప్రజల సమస్యలు, గుడివాడ అభివృద్ధిని గాలికి వదిలేసారు.బీసీల అభివృద్ధి, అభ్యున్నతే లక్ష్యంగా గతంలో టిడిపి పాలన సాగింది,బీసీలకు ఏటా 30 వేల కోట్ల బడ్జెట్ విడుదల చేస్తామని ఇప్పటికే చంద్రబాబు ప్రకటించారు.చంద్రబాబు ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ద్వారా, రానున్న రోజుల్లో బీసీల ఆర్థిక స్థితిగతులు ఎంతో మెరుగవుతాయి.
జగన్ రెడ్డి పాలనలో బీసీ సోదరుల నిధులు, విధులు లాక్కున్నాడు.గుడివాడ నియోజకవర్గ ప్రజలందరికీ ఒకటే మాట ఇస్తున్నాను,20 ఏళ్లుగా కోల్పోయిన అభివృద్ధిని, రాబోవు అయిదేళ్లలో చేసి చూపిస్తాను.ప్రజలు ఏమైపోతే మాకెందుకు,డబ్బే పరమావధిగా, దోచుకోవడమే లక్ష్యంగా వైసిపి ప్రభుత్వం పని చేస్తుంది.

ప్రభుత్వ విధానాలు దుర్మార్గంగా ఉంటే, గుడివాడ ఎమ్మెల్యే పరమ దుర్మార్గంగా తయారయ్యాడు. ప్రజలకు మంచి చేయడానికి ప్రాధాన్యత ఇవ్వని, పనికిమాలిన వ్యక్తిని ఎన్నుకోవడంతో, గుడివాడ ప్రజలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. గుడివాడలో విద్యావంతులు, కష్టపడే యువతకు 20 ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించామని అన్నారు.

## బంటుమిల్లిలో టీడీపీ ప్రచారం

**- పెడన నియోజవర్గం**

ఉమ్మడి శాసనసభ అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ సతీమణి కాగిత శిరీష ఆధ్వర్యంలో గురువారం బంటుమిల్లి మండలం మోడీ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడప సందర్శిస్తూ చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ కార్యకర్తలను ముందుకు సాగారు.ఈ సందర్భంగా కాగిత శిరీష మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తెలుగుదేశం ప్రభుత్వం వైపే వున్నారని అన్నారు. మా ప్రయాణం అని చెప్పడం చాలా సంతోషంగా ఉంది అదేవిధంగా చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని స్వయంగా ప్రజలే చెప్పడం ఆనందనీయం. ఎస్టి, ఎస్సీ, బీసీ మైనార్టీ మహిళలకు 50 సనీ దాటిన వ్యక్తులకు పెన్షన్ వెసులుబాటు కల్పించడం, వల్ల ప్రజల్లో ఉత్సాహం మరింత రెట్టింపు అయిందని శిరీష పేర్కొన్నారు కచ్చితంగా తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని పెడన నియోజకవర్గం కృష్ణప్రసాద్ మరియు పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి భారీ మెజారిటీతో గెలుపొందుతారని శిరీష ఆశ భావం వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో మోడీ గ్రామస్తులు బంటుమిల్లి మండల స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీకి గుడ్ బై చెప్పిన ఏపీ ఐఎంఏ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ గుర్రాల రవికృష్ణ

ఐ ఎం ఎ రాష్ట్ర యాక్షన్ కమిటీ చైర్మన్, రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు,నంద్యాల బలిజ సంఘం కళ్యాణ మండపం కమిటీ ప్రధాన కార్యదర్శి,నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, కళారాధన సాంస్కృతిక సంస్థ ప్రధాన కార్యదర్శి, వివిధ క్రీడా సంఘాలకు అధ్యక్షులుగా ఉన్న కళా రత్న హంస పురస్కార గ్రహీత,నాటక ప్రయోక్త, రచయత డాక్టర్ రవి కృష్ణ గురు వారం హైదరబాద్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఆయన నివాసంలో తెలుగు దేశం పార్టీలో చేరారు. నారా చంద్రబాబు నాయుడు పార్టీ కండువా వేసి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ సందర్బంగా డాక్టర్ రవి కృష్ణ రాష్ట్రంలో వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలు, నాటక కళా రంగ సమస్యలు చంద్ర బాబు నాయుడు దృష్టి కి తీసుకురాగా, ఆయన సానుకూలంగా స్పందించి తమ ప్రభుత్వం ఏర్పడ్డాక పరిష్కరిస్తామన్నారు

తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో దివ్యాంగుల సంక్షేమానికి,కాపు సంక్షేమానికి రూపొందించిన పథకాలు, ప్రతి కుటుంబానికి 25 లక్షల ఆరోగ్య బీమా, బిపి షుగర్ రోగులకు ఉచిత మందుల పథకాలు ప్రకటించినందుకు డాక్టర్ రవి కృష్ణ చంద్ర బాబు నాయుడు కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాదు, నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు వాక శివశంకర్ యాదవ్, నంద్యాల అసెంబ్లీ ప్రొఫెషనల్ విభాగం అధ్యక్షులు పత్తి ఉదయ్, నంద్యాల మాజీ కౌన్సిలర్ అజ్మీర్ పాల్గొన్నారు.

# జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బద్వేల్‌లో
# బిజెపి పార్టీ విజయాన్ని ఎవరు అడ్డుకోలేరు

**- బద్వేల్‌లో కూటమి జెండా ఎగుర వేయడం కాయం - ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశన్న విజయం నల్లేరుపై బండి నడకే**
**- తెలుగుదేశం పార్టీ నాయకుడు క్లాస్ వన్ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి**

**బద్వేలు** ఈనెల 13వ తేదీ జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బద్వేల్ అసెంబ్లీలో లో కూటమి అభ్యర్థి విజయాన్ని ఎవరు కూడా అడ్డుకోలేరని క్లాస్ 1 రైల్వే కాంట్రాక్టర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు బద్వేల్ అసెంబ్లీలో బిజెపి పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని ఆయన అన్నారు మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం నాయకురాలు విజయమ్మ పార్టీ సమన్వయకర్త యువనేత రితేష్ కుమార్ రెడ్డి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ ఎంతో బలంగా ఉందని ఆయన తెలిపారు బిజెపి పార్టీ అభ్యర్థి బొజ్జ రోశన్న విజయం సాధిస్తారని ఆయన గట్టి నమ్మకాన్ని కనపరిచారు ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన ఎన్నికలు వేరు జరగబోయే ఎన్నికలు వేరు అని ఆయన తెలిపారు వైకాపా ఐదు సంవత్సరాల సంవత్సరాల పాలనపై ప్రజలు అన్ని విధాలుగా విసుగెత్తి పోయారని ఆయన పేర్కొన్నారు సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను ముఖ్యమంత్రి అన్ని విధాల బురిడి కొట్టించినట్లు ఆయన ఆరోపించారు ఇటీవల తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జరిపిన పాదయాత్ర తాజాగా పార్టీ యువ నేత రితేష్ కుమార్ రెడ్డి నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో జరిపిన పాదయాత్ర కు ప్రజల ఆశీస్సులు పుష్కలంగా లభించినట్లు ఆయన తెలిపారు.సంక్షేమ పథకాలు కేవలం కొద్ది మందికి మాత్రమే అందుతున్నాయి తప్ప అర్హులైన వారికి పూర్తిస్థాయిలో అందడంలేదని ఆయన ఆరోపించారు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే రాష్ట్రంలోని అన్న క్యాంటీన్లు మూసి వేయించి పేదల ఉసురు పోసుకున్నట్లు ఆరోపించారు నిరుద్యోగులకు బృతి విద్యార్థులకు విదేశాల్లో చదువుకునే అవకాశాన్ని ముఖ్యమంత్రి గండి కొట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేదని చెప్పారు కుల మతాలకతీతంగా ప్రతి పండగకు ఉచితంగా నిత్యవసర వస్తువులు పంపిణీ చేసే విషయాన్ని ఆయన గుర్తు చేశారు గత ఐదు సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి రోజుల్లో ఇలాంటి పథకాలు అందడం లేదన్నారు పథకాలు ఎత్తివేసిన ఘనత కూడా జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు రైతులను జగన్ ప్రభుత్వం అన్ని విధాల మోసం చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేస్తామని జగన్మోహన్ రెడ్డి పదే పదే చెప్పడం రైతుల ఆగ్రహానికి కారణమైందన్నారు పేరుకే రైతుల సంక్షేమం అని చెబుతున్న ముఖ్యమంత్రి రైతులపై ఏమాత్రం శ్రద్ధ కన పరచడం లేదని ఆరోపించారు తెలుగుదేశం పార్టీ హయాములో ప్రజలంతా ఎంతో సంతోషంగా ఉండే వారిని కక్షలు కార్పన్యాలు ప్రజల మధ్య ఉండేవి కావన్నారు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రతిపక్ష నేతలపై అనేక కేసులు బనాయించి వారిని జైలు పాలు చేయడమే గాక మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు రాష్ట్రంలో చదువుకుంటున్న బాలికలకు రక్షణ లేకుండా పోయిందన్నారు కళాశాలలకు వెళ్లిన బాలికలు నడిరోడ్డుపై దారుణ హత్యలకు గురవుతున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు రాష్ట్రంలో ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు ఆయన ఉదాహరించారు నేరాలు అరికట్టే విషయంలో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైనట్లు ఆయన ఆరోపించారు సంపూర్ణ మద్య నిషేధం అమలు చేస్తామని ఎన్నికల ప్రచారంలో చెప్పిన జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆ విషయాన్ని పూర్తిగా మర్చిపోయినట్లు ఆయన ఆరోపించారు అనేక విషయాలలో ప్రజలు జగన్మోహన్ రెడ్డి పాలనపై విసుగు చెంది ఉన్నారని తెలిపారు క్షేత్రస్థాయిలో తాము ప్రజల వద్దకు వెళ్ళినప్పుడు ఈ విషయాలన్నీ బయటికి వచ్చినట్లు తెలిపారు ఎన్నికల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని ఓట్లు వారి చేతికి వస్తే వైకాపా పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు బద్వేల్ మున్సిపాలిటీలోని 35 వార్డులలో తెలుగుదేశం పార్టీ ఎంతో బలంగా ఉందని పేర్కొన్నారు అన్ని వార్డులలో పార్టీ నాయకులు క్షేత్ర స్థాయిలో ప్రజల వద్దకు వెళ్లి వారి మనోభావాలు తెలుసుకున్నట్లు తెలిపారు బద్వేలు మున్సిపాలిటీలో దాదాపు 53 వేల మంది ఓటర్లు ఉన్నారు 64 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి ఓటర్లలో దాదాపు 85 శాతం మంది కూటమి పార్టీల వైపు మొగ్గు చూపుతున్నారు ఒక విధంగా చూసుకుంటే బద్వేల్ పట్టణం మొదటినుంచి తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉంది కొన్ని తప్పిదాల వల్ల ఓటర్లు తెలుగుదేశం పార్టీపై అభిమానం ఉన్నప్పటికీ అటు ఇటు వెళ్లారు కానీ ఇప్పుడు పట్టణంలో పూర్తిగా పూర్వ పరిస్థితులు తెలుగుదేశం పార్టీకి వచ్చాయి ఆ పార్టీకి పెద్ద ప్లస్ గా మారింది ఇక ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలలో ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఇటీవల ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లోకి బాగా చొచ్చుకుపోయినట్టు తెలిపారు తాజాగా ప్రకటించిన మేనిఫెస్టో ప్రజల్లోకి బాగా చొచ్చుకుపోయిందని తెలిపారు ఈనెల 13వ తేదీ జరిగే ఎన్నికల్లో బద్వేల్ నియోజకవర్గం లో కూటమి పార్టీ విజయాన్ని ఏ శక్తి కూడా అడ్డుకోలేదని మంచూరి సూర్యనారాయణ రెడ్డి పూర్తి ధీమా కనపరిచారు అభ్యర్థి విజయం కోసం తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు సూర్యనారాయణరెడ్డి తెలిపారు

## లంకభూములను కాపాడుతాను

**కోనసీమ** కోనసీమ అభివృద్ధికి తన తండ్రి జీఎంసీ బాలయోగి తలపెట్టిన ఎన్నో ఆశయాలు నెరవేరలేదుని వాటిని తాను అభివృద్ధి పరుస్తానని అమలాపురం లోక్సభ ఉమ్మడి కూటమి అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ అన్నారు కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ తన హయాంలో పూర్తి చేస్తానని ఆయన చెప్పారు. కోనసీమ రైల్వే లైన్ పూర్తయితే ఈ ప్రాంతం నుంచి ఎగుమతి దిగుమతి అవకాశాలు మెరుగుపడి మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. అమలాపురంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కోనసీమ టూరిజం పరంగా ఎంతో అభివృద్ధి చేస్తే ఈ ప్రాంతం పర్యాటకంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆయన అన్నారు. గోదావరి నది కోత వల్ల విలువైన భూములు కోల్పోతున్నారని రివిట్మెంట్ నిర్మాణాలు చేపట్టి విలువైన లంక భూములను కాపాడే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటానని ఆయన చెప్పారు.

## జగన్ కోసం సిద్ధం పేరుతో ప్రచారం

**విజయవాడ :** ఏపీలో ఎన్నికలకు మరికొద్ది రోజులు మాత్రమే ఉండడంతో అధికార పార్టీ మరో నినాదంతో ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టనుంది. ఇప్పటికే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 'సిద్ధం', 'మేమంతా సిద్ధం' ప్రచార కార్యక్రమాలతో పార్టీ అధినేత ప్రజల్లోకి వెళ్లారు. సిద్ధం నినాదంతో వివిధ చోట్ల పెద్ద ఎత్తున బహిరంగ సభలు నిర్వహించారు. మేమంతా సిద్ధం నినాదంతో రోడ్ షో నిర్వహించారు. తాజాగా మరో కొత్త కార్యక్రమానికి వైఎస్ఆర్ సీపీ శ్రీకారం చుట్టింది. "జగన్ కోసం సిద్ధం" పేరుతో మరో ప్రచార కార్యక్రమం రూపొందించిందని ప్రభుత్వ సలహాదారు, వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామక్రిష్ణా రెడ్డి తెలిపారు. వైసీపీ కేంద్ర కార్యాలయంలో సజ్జల మీడియా సమావేశం నిర్వహించారు.జగన్ కోసం సిద్ధం కార్యక్రమాన్ని ఇవాల్టి నుంచే అన్ని నియోజకవర్గాల్లో ప్రారంభించామని.. మ్యానిఫెస్టోని ఇంటింటికీ తీసుకువెళ్లటమే జగన్ కోసం సిద్ధం కార్యక్రమం అని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి మేనిఫెస్టోలోని ప్రధాన అంశాలను ఓటర్లకు వివరిస్తామని చెప్పారు. బూత్ సభ్యులు గడపగడపకు వెళ్లి ప్రచారం చేస్తారని చెప్పారు. ఎన్నికలకు మరికొన్ని రోజులు మాత్రమే ఉండటంతో వైసీపీ అధిష్ఠానం ప్రచార వేగాన్ని మరింత పెంచనుంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇప్పటికే 'సిద్ధం' పేరిట పలు చోట్ల భారీ బహిరంగ సభలు పెట్టారు. మరో 22 రోజులపాటు 'మేమంతా సిద్ధం' పేరుతో బస్సు యాత్రను చేపట్టారు. ఇది ఏప్రిల్ 24 వరకూ సీఎం వైఎస్ చేపట్టిన విషయం తెలిసిందే. ఆ కార్యక్రమం ముగిసిన వెంటనే మరుసటి రోజే 25న పులివెందుల అసెంబ్లీ అభ్యర్థిగా వైసీపీ తరపున ఆయన నామినేషన్ దాఖలు చేశారు. ఆ తర్వాత రోజు నుంచి మరో 15 రోజుల్లో సీఎం జగన్ ఎన్నికల సభల్లో పాల్గొనేలా కార్యాచరణ రూపొందించారు. ఈ 15 రోజుల్లో 45 నియోజకవర్గాల్లో పర్యటించేలా రోడ్ మ్యాప్‌కు శ్రీకారం చుట్టారు. 'జగన్ కోసం సిద్ధం' కార్యక్రమంతో గ్రామ, మండల, నియోజకవర్గ, రాష్ట్రస్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు ఆ పార్టీ శ్రేణులు నిర్వహించబోతుండగా.. సీఎం జగన్ మాత్రం రోడ్ షోల్లో పాల్గొననున్నారు

## 16 సీట్లు గెలుస్తాం

**నల్గొండ :** బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ప్రచారాన్ని 48 గంటల పాటు ఈసీ బ్యాన్ చేయడంపై బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మోడీ , రేవంత్ కుట్రలో భాగంగానే ఇలా చేస్తున్నారని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆరోపించారు. మోడీ , రేవంత్ విద్వేష ప్రసంగాలు , ఫేక్ వీడియోలు ఈసీ కి కనిపించడంలేదా అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ బస్సు యాత్రతో రేవంత్ మోడీకి వణుకుడు మొదలైందని.. ఆ యాత్రతోనే ఇద్దరి కాళ్ళ కింద భూమి కంపిస్తోందన్నారు. కేసీఆర్ వెంట ప్రజా ప్రభంజనం చూసి భయపడుతూ చిల్లర ప్రయత్నమేనని విమర్శించారు. కేసీఆర్ ని అడ్డుకోవడంతో ప్రచారానికి మించి రేట్టింపు ప్రజా మద్దతు వస్తుందని స్పష్టం చేశారు. వీధి రౌడిగా మాట్లాడిన రేవంత్ స్వేచ్ఛగా తిరిగితుంటే కేసీఆర్ ని మాత్రం ఇంట్లో పరిమితం చేస్తున్నారని.. రేవంత్ ఢిల్లీ మూటల పై సమాచారం ఉంటే మోడీ ఎందుకు కేసులు పెట్టడం లేదని ప్రశ్నించారు. రేవంత్ అవినీతి తెలిసినా మోడీ విచారణ సంస్థలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. కేసీఆర్ లెవనెత్తుతున్న ప్రజా సమస్యలను చర్చకు రానీయకుండా పక్కదారిపట్టించడం కోసమే డ్రామాలు అని మండిపడ్డారు.

ఫేక్ వీడియోలు ఈసీ కి కనిపించడంలేదా? అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు నేత కార్మికులని అవమానకరంగా మాట్లాడిన సందర్భంలో స్పందించిన కేసీఆర్ మాటలను వక్రీకరించారని అన్నారు. మోడీ విద్వేషాలు ప్రచారం ఈసీకి కనిపించడంలేదా అంటూ ఫైర్ అయ్యారు.ఫేక్ వీడియోలు ప్రచారం చేస్తే రేవంత్ కి నోటీసులు, మా సోషల్ మీడియా ఇంఛార్జి క్రిషాంక్ అరెస్టు, మా అధినేత కేసీఆర్ కి మాత్రం ప్రచార నిషేధమా అంటూ ప్రశ్నించారు. కేసీఆర్ ని అడ్డుకోకపోతే నష్టం జరుగుతుందనే కుట్ర కు తెర లేపారని అన్నారు.వీధి రౌడిగా మాట్లాడిన రేవంత్ స్వేచ్ఛగా తిరిగితుంటే కేసీఆర్ ని మాత్రం ఇంట్లో పరిమితం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ ఢిల్లీ మూటల పై సమాచారం ఉంటే మోడీ ఎందుకు కేసులు పెట్టడంలేదనీ ప్రశ్నించారు.రేవంత్ అవినీతి తెలిసినా మోడీ విచారణ సంస్థలు ఏం చేస్తున్నాయని అన్నారు.కేసీఆర్ లెవనెత్తుతున్న ప్రజా సమస్యలను చర్చకు రానీయకుండా పక్కదారిపట్టించడం కోసమే డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. నిషేధాలు ఏవీ కేసీఆర్ ని ఆపలేవు అన్నారు.కేసీఆర్ ప్రచారంలో ఎందుకు కనిపించడం లేదని ప్రజల్లో చర్చ మొదలైంది అన్నారు.ఎన్ని నిషేధాలు పెట్టినా 16 సీట్లు మావే అన్నారు. కేసీఆర్ కు మద్దతుగ నేతన్నలు కదిలివస్తున్నారని అన్నారు.కేసీఆర్ ని ప్రచారం చేయకుండా ఆపడం మా ఓట్ల శాతాన్ని పెంచుతుంది అన్నారు. రేపు వివరణ కు రానున్న ఓటు కు నోటు కేసుపై మాట్లాడిన జగదీష్ రెడ్డి , ఓటుకి నోటు కేసు ఇక్కడ ఉంటే ప్రభావితం చేస్తారని అనుమానం ఉందన్నారు. అందుకే ఇతర రాష్ట్రంలోకి మార్చాలని కోరాం అన్నారు. కోర్టు నుండి సరైన నిర్ణయం వస్తుందని ఆశిస్తున్నాం అని జగదీష్ రెడ్డి పేర్కొన్నారు.

## రిసర్చ్ చేసి
## దోపిడి చేస్తున్న రేవంత్

**హైదరాబాద్** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రీసర్చ్ చేసి మరీ దోపిడీ చేస్తున్నారు. అబద్దాల పునాదుల మీద, రాష్ట్ర ప్రజలని మోసం చేసి గద్దెనెక్కిండని బీజేపీ సిఎల్పీ నేత మహేశ్వర రెడ్డి అన్నారు. కడుపు కట్టుకుంటే 40 వేల కోట్లు బ్యాంక్ లకు కట్టొచ్చు అంటున్నావు.. ఎలా వస్తాయి. ఇప్పుడు ఆర్ఆర్ఆర్ టాక్స్ రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ దందా. హైదరాబాద్ పరిసరాల్లో పర్మిషన్ లు ఆపి... ఇప్పుడు పర్మిషన్ లు ఇవ్వడానికి కారణం. 2022...23 లో మూడు వేల ప్రాజెక్ట్ లకు పర్మిషన్ లు ఇచ్చారు. ప్రతి ఏడాది 120 కోట్ల చదరపు అడుగులు అనుమతులు ఇస్తున్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ .. సెటిల్ మెంట్ ఇమేజ్ గా మారిందట. రేవంత్ రెడ్డి చదరపు అడుగుకు వంద రూపాయలు అడుగుతున్నారు అట. బిల్డరు లు అంత ఇవ్వలేము అంటే చివరికి 65 రూపాయలకు ఫిక్స్ చేసుకున్నారు అట. అంత క్యాష్ అండ్ క్యారీ బిల్లులు ఉండవు. వేల కోట్లు అవినీతి జరుగుతుంది.కేటీఆర్ కి ఇచ్చినట్టు ఫ్లాట్స్ ఇస్తామని అంటే డబ్బులే ఇవ్వాలని అంటున్నారు అట. ఎన్నికల్లో విచ్చల విడిగా ఖర్చు పెట్టాలని చూస్తున్నారు. దోపిడీ కి రాష్ట్ర ఆదాయానికి సంబంధం ఏంటి రేవంత్ రెడ్డీ...(రేవంత్ రెడ్డి మాట్లాడిన వీడియో వినిపించిన మహేశ్వర్ రెడ్డి). రేవంత్ రెడ్డి దొరికిపోయాడు. మరో రెండు మూడు రోజుల్లో మరో టాక్స్ బయట పెడతా, రిజర్వేషన్ ల పై రేవంత్ రెడ్డీ మూర్ఖత్వం తో మాట్లాడుతున్నారు. రిజర్వేషన్ లని బిజెపి పెంచింది కానీ తగ్గించలేదని అన్నారు.

## మా మద్దతు టిడిపి అభ్యర్థి
## జయనాగేశ్వర రెడ్డికే

**- ముస్లిం మైనారిటీ మహిళలు**



**ఎమ్మిగనూరు :** రానున్న ఎన్నికల్లో తమ మద్దతు ఉమ్మడి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శ్రీ జయనాగేశ్వర రెడ్డి గారికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు వారు ప్రకటించారు. ఎమ్మిగనూరు పట్టణంలోని మైనారిటీ కాలని మహిళలు ఈరోజు ఎమ్మిగనూరు నియోజకవర్గ ఉమ్మడి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బి వి జయనాగేశ్వర రెడ్డి గారిని ఆయన స్వగృహంలో కలిసి తమ మద్దతు తెలిపారు. తమ మైనారిటీల గురించి ఎవరూ ఎన్ని అబద్ధపు ప్రచారాలు చేసిన కూడా ముస్లింలు అందరూ తెలుగుదేశం పార్టీకి మద్దతుగా ఉంటామని ముక్తకంఠంతో తెలుపడం జరిగినది.

## అనంతపురం జిల్లాలో నాలుగు కంటైనర్ల కరెన్సీని పట్టుకున్న పోలీసులు



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం జిల్లాలోని పామిడి వద్ద నాలుగు కంటైనర్ల కరెన్సీని పోలీసులు పట్టుకున్నారు. ఒక్కో కంటైనర్‌లో రూ.500 కోట్ల చొప్పున మొత్తం నాలుగు కంటైనర్లలో రూ.2 వేల కోట్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కంటైనర్లలో 500 నోట్లు ఉన్నట్ల ప్రాథమికంగా గుర్తించారు. కొచ్చి నుంచి హైదరాబాద్ వస్తుందని ఆర్‌బిఐ అధికారులు తెలిపారు. రికార్డులను పోలీసులు పరిశీలిస్తున్నారు. ఫార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. అక్రమంగా తరలిస్తున్న నగదు, మద్యాన్ని పోలీసులు పట్టుకుని కేసులు నమోదు చేస్తున్న విషయం తెలిసిందే.

## కూటమిలో కుమ్ములాటలు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో మూడు పార్టీల పొత్తుతో ఎన్నికల్లోకి వెళ్తున్న కూటమిలో రచ్చ మొదలైంది. ఎవరికి వారే ఆధిపత్యం కోసం ప్రయత్నిస్తున్నారు. ఏకంగా ప్రచార సమయంలోనే వీరి మధ్య రగడ బయట పడిపోతోంది. కూటమిలో కుమ్ములాటలు మొదలయ్యాయి. టీడీపీలోనే వర్గపోరు కొనసాగుతుంటే, అటు తెలుగుదేశం, బీజేపీ, జనసేన మధ్య కూడా ఆధిపత్యపోరు నడుస్తోంది. కొన్నిచోట్ల జనసేన ప్రచారానికి రావొద్దంటూ టీడీపీ నేతలు హుకుం జారీ చేస్తున్నారు.నంద్యాల జిల్లాలో కోట్ల వర్గం, ధర్మవరం సుబ్బారెడ్డి వర్గం మధ్య నువ్వా..నేనా? అనే రీతిలో ఆధిపత్యపోరు నడుస్తోంది. ప్యాపిలి మండలం పెద్ద పూజర్లలో ఏకంగా రాళ్లతో దాడి చేసుకునే వరకు వెళ్లింది వ్యవహారం. ప్రసాద్ వర్గం, తప్పెల శీను వర్గాలుగా విడిపోయి కట్టెలతో రాళ్లతో దాడి చేసుకున్నారు. టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డికి మా వర్గం ముందు దండ వెయ్యాలి అంటే, మా వర్గం ముందు దండ వేయాలి అని ఇరు వర్గాలు ఘర్షణకు దిగాయి. ఎంత సముదాయించినా ఎవరూ వినకపోవడంతో దీన్ని తట్టుకోలేక కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి కారు ఎక్కి అక్కడి నుంచి వెనక్కి వెళ్లిపోవాల్సి వచ్చింది.విశాఖపట్నం జిల్లా భీమిలి నియోజకవర్గంలో జనసేన పార్టీ నేతలకు ఘోర అవమానం ఎదురైంది. టీడీపీ ప్రచార రథంపై నుంచి జనసేన నేతలను బలవంతంగా గెంటేశారు. గల్లాలు పట్టి కిందకు లాగేశారు టీడీపీ నేతలు. టీడీపీ ప్రచార రథంపై జనసేన జెండాలు లేకుండా ప్రచారం చేయడాన్ని జనసేన పార్టీ శ్రేణులు ప్రశ్నించాయి. దీంతో ఆగ్రహించిన టీడీపీ నేతలు, జనసేన నేతలను, ఆపార్టీ జెండాలు పట్టుకుని ప్రచార రథం ఎక్కిన వారిని బలవంతంగా దించేశారు. ప్రచార రథం దిగిపోవాలని హెచ్చరించారు.దెందులూరు మాజీ ఎమ్మెల్యే, ఇప్పుడు అదే నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున బరిలో నిలిచిన చింతమనేని ప్రభాకర్ కూడా జనసేన పార్టీ నేతలపై అసహనం వ్యక్తం చేశారు. తమతో కలిసి ప్రచారానికి వస్తే రండి..లేదంటే వద్దు అని కామెంట్ చేశారు. దీంతో అటు పోలింగ్ తేదీ దగ్గర పడుతున్న వేళ కూటమిలో కుమ్ములాటలు మూడు పార్టీల అగ్రనేతలకు తలనొప్పిగా తయారయ్యాయి.

## టెన్త్ సప్లిమెంటరీ షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్ :** తెలంగాణ పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్‌ను తెలంగాణ డైరెక్టరేట్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ విడుదల చేసింది. జూన్ 3 నుంచి జూన్ 13వ తేదీ వరకు తెలంగాణ పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షల్ని నిర్వహించనున్నారు.తెలంగాణ పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్‌ను డైరెక్టరేట్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ విడుదల చేసింది. జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. సప్లిమెంటరీ పరీక్షలకు ఫీజుల చెల్లింపుకు మే 16వ తేదీ వరకు విద్యార్థులు ఫీజు చెల్లించవచ్చు. విద్యార్థుల పరీక్ష ఫీజులను హెడ్‌మాస్టర్లు మే 17వ తేదీలోగా ట్రెజరీ కార్యాలయాల్లో జమ చేయాల్సి ఉంటుంది. మే 20వ తేదీ లోపు నామినల్ రోల్స్‌ను ప్రధానోపాధ్యాయులు డిఈఓ కార్యాలయాల్లో సమర్పించాల్సి ఉంటుంది. మే 22లోగా డిఈఓలు నామినల్ రోల్స్‌ను పరీక్షల డైరెక్టరేట్‌కు పంపించాల్సి ఉంటుంది.రూ.50 ఆలస్య రుసముతో సప్లిమెంటరీ పరీక్షల ఫీజును సంబంధిత సబ్జెక్టు పరీక్షకు రెండు రోజుల ముందు కూడా విద్యార్థులు ప్రధానోపాధ్యాయులకు చెల్లించవచ్చు. అలా ఆలస్య రుసుముతో పరీక్ష ఫీజుల్ని చెల్లించిన వారి నామినల్ రోల్స్ జూన్ 14వ తేదీన ప్రధానోపాధ్యాయులు డిఈఓ కార్యాలయాల్లో సమర్పించాల్సి ఉంటుంది. ఆలస్య రుసుముతో పరీక్షలకు హాజరైన విద్యార్థుల నామినల్ రోల్స్‌ను డిఈఓలు జూన్18లోగా పంపాల్సి ఉంటుంది.

### పరీక్ష ఫీజులు ఇలా...

అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు మూడు సబ్జెక్టుల వరకు రూ.110 ఫీజును చెల్లించాల్సి ఉంటుంది. మూడు సబ్జెక్టుల కంటే ఎక్కువ పరీక్షలకు హాజరైతే రూ.125 చెల్లించాలి.పరీక్షల నిర్వహణ షెడ్యూల్‌లో ప్రకటించిన తేదీల్లో ఏవైనా పబ్లిక్ హాలీడేలు వస్తే మరుసటి రోజుకు గడువు వర్తిస్తుంది. ఫీజుల చెల్లింపుకు ఎలాంటి గడువు పొడిగింపు ఉండదని స్పష్టం చేశారు.

### పరీక్షల షెడ్యూల్ ఇలా...

జూన్ 3వ తేదీ నుంచి సప్లిమెంటరీ పరీక్షల్ని నిర్వహించనున్నారు. ప్రతి రోజు ఉదయం 9.30 నుంచి 12.30 వరకు పరీక్షల్ని నిర్వహిస్తారు. మూడో తేదీన ఫస్ట్ లాంగ్వేజ్, కంపోజిట్ పేపర్ 1, కంపోజిట్ కోర్సుల పరీక్షలు జరుగుతాయి. కంపోజిట్ పరీక్షలు 9.30 నుంచి 12.50 వరకు నిర్వహిస్తారు.జూన్ 5వ తేదీన సెకండ్ లాంగ్వేజ్, జూన్ 6న థర్డ్ లాంగ్వేజ్, జూన్ 7నమ్యాథ్స్, జూన్ 8న ఫిజికల్ సైన్స్, జూన్ 10న బయాలజీ, జూన్ 11న సోషల్, జూన్ 12న ఓరియంటల్ సబ్జెక్టుల్లో పేపర్ 1( సంస్కృతం, అరబిక్), జూన్ 13న ఓరియంటల్ లాంగ్వేజ్ పేపర్ 2 పరీక్సలు నిర్వహిస్తారు.

## ప్రచారం చేస్తుండగా మసీదులో నమాజ్

**గౌహతి :** లోక్‌సభ ఎన్నికల ప్రచారం అన్ని రాష్ట్రాల్లో జోరుగా కొనసాగుతోంది. ఈ క్రమంలోనే ఓ ఆసక్తికర ఘటన జరిగింది. అసోం మంత్రి బీజేపీ నేత పిజూష్ హజారికా ఎన్నికల ప్రచారం చేస్తుండగా పక్కనే మసీదులో నమాజ్ వినిపించింది. వెంటనే తన ప్రసంగాన్ని ఆపేసి అలాగే వేదికపై నిలబడిపోయారు హజారికా. ఆ నమాజ్ అయిపోయేంత వరకూ అలాగే ఉన్నారు. అది పూర్తైన తరవాత ప్రసంగాన్ని కొనసాగించారు. అసోంలోని బక్సా జిల్లాలో జరిగిందీ ఘటన. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నమాజ్ వినిపించగానే ఆయన స్పీచ్‌ని ఆపేశారు. అసోంలోని కోక్రఝర్ లోక్‌సభ నియోజకవర్గంలో ప్రచారం చేస్తుండగా ఈ ఆసక్తికర సన్నివేశం కనిపించింది. అసోంలో బర్పెట, దుబ్రీ, గువాహటి, కోక్రఝర్ నియోజకవర్గాలకు మే 7వ తేదీన మూడో దశ పోలింగ్ జరగనుంది. ఈ పోలింగ్‌తో అక్కడ మొత్తం 14 నియోజకవర్గాలకు ఎన్నికలు పూర్తవుతాయి. ఏప్రిల్ 19, 26 వ తేదీల్లో 10 నియోజకవర్గాలకు పోలింగ్ పూర్తైంది. మిగిలిన ఈ నాలుగు స్థానాలు అటు బీజేపీకి, ఇటు కాంగ్రెస్‌కి చాలా కీలకం. ఇప్పటికే బీజేపీ 400 సీట్‌ల టార్గెట్ పెట్టుకుంది. ఇక్కడ ఎక్కువ మొత్తంలో స్థానాలు సాధిస్తే ఆ లక్ష్యం సులువవుతుందని భావిస్తోంది. అటు కాంగ్రెస్ కూడా ఇక్కడ వీలైనన్ని ఎక్కువ స్థానాలు సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే...త్వరలోనే పోలింగ్ జరగనున్న నాలుగు స్థానాల్లోనూ ముస్లింల జనాభా ఎక్కువగా ఉంది. వీళ్లంతా బీజేపీకే ఓటు వేస్తారా లేదా అన్నదే చెప్పడం కష్టంగా ఉంది. ఏఐయూడీఎఫ్‌తో పాటు కాంగ్రెస్ మైనార్టీ ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ప్రచారాన్ని ఉధృతంగా కొనసాగిస్తున్నారు. ప్రధాని మోదీ చేసిన అభివృద్ధి ఇదేనంటూ ప్రచారం చేస్తున్నారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో అసోంలోని 14 స్థానాలకు బీజేపీ 7 చోట్ల విజయం సాధించింది. కాంగ్రెస్, ఏఐయూడీఎఫ్ చెరో మూడు సీట్లు సాధించాయి. 2019 లోక్‌సభ ఎన్నికల నాటికి బీజేపీ ప్రాబల్యం 9 సీట్లకు పెరిగింది. కాంగ్రెస్ గ్రాఫ్ మాత్రం తగ్గలేదు. అందుకే...ఈసారి ఆ గ్రాఫ్‌ని ఇంకాస్త పెంచుకోవాలని చూస్తోంది.

## 4 కంటైనర్లలో
## 2వేల కోట్లు

**అనంతపురం :** అనంతపురం జిల్లా పామిడి వద్ద పోలీసులు గురువారం భారీగా నగదు పట్టుకున్నారు. 4 కంటైనర్లలో రూ.500 నోట్లను తరలిస్తున్నట్లు తనిఖీల్లో ప్రాథమికంగా గుర్తించారు. మొత్తం కరెన్సీ విలువ రూ.2 వేల కోట్లు ఉంటుందని సమాచారం. పామిడి వద్ద 44వ నెంబర్ జాతీయ రహదారిపై వాహనాల తనిఖీలు చేస్తుండగా కంటైనర్లను గుర్తించి పోలీసులు సోదాలు నిర్వహించారు. ప్రతి కంటైనర్ వాహనానికి పోలీస్ అని స్టిక్కర్ ఉండడంతో స్థానిక పోలీసులు, ఎన్నికల అధికారులు రికార్డులు పరిశీలిస్తున్నారు. ఈ వివరాలను జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం అందించారు.

అయితే, ఆ కంటైనర్ల ఆర్బీఐకు చెందినవిగా అక్కడి అధికారులు చెబుతున్నారు. కొచ్చి నుంచి హైదరాబాద్ నగదు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. పూర్తిగా చెక్ చేసిన అనంతరం అన్ని పత్రాలు సరిగ్గా ఉన్నట్లు నిర్ధారించిన పోలీసులు, అధికారులు నగదును భద్రత మధ్య తరలించేందుకు ఏర్పాట్లు చేశారు.సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాష్ట్రంలో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. ఎక్కడికక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి విస్తృతంగా సోదాలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో అక్రమ నగదు, మద్యం రవాణా అరికట్టేందుకు చర్యలు చేపడుతున్నారు. తూ.గో జిల్లా గోపాలపురం మండలంలో గురువారం భారీగా నగదును సీజ్ చేశారు. మండలంలోని జగన్నాథపురం గ్రామ శివారులో ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా చెక్ పోస్ట్ వద్ద చేపట్టిన తనిఖీల్లో రూ.2.40 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ నుంచి రాజమండ్రి వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో ఎలాంటి పత్రాలు లేకుండా నగదు తరలిస్తున్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నగదు భారీగా తరలిస్తే వెంట సరైన పత్రాలు ఉంచుకోవాలని పోలీసులు తెలిపారు.

# వంద శాతం ఓటు వేద్దాం - దేశాన్ని గెలిపిద్దాం

**ఎమ్మిగనూరు** పట్టణం లో స్థానిక కళాశాలల లో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్తీక్ ఆధ్వర్యంలో నేషన్ ఫస్ట్ – ఓటింగ్ మస్ట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు మారుతి యువత ను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మన భారతదేశం. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే అవకాశం మరొక సారి మన ముందుకొచ్చింది. మన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్ సభ ఎన్నికలు కూడా మే 13 న జరుగబోతున్నాయి. ఈ సార్వత్రిక ఎన్నికలలో 98 కోట్లకు పైగా దేశ ప్రజలు తమ చేతిలోని ఓటు అనే ఆయుధాన్ని వినియోగించుకోనున్నారు. ఇందులో సగానికి పైగా యువ ఓటర్లు ఉన్నారు. రెండు కోట్లకు పైగా నూతన ఓటర్లు మొట్టమొదటిసారిగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు సమాయత్తం అవుతున్నారు. దేశ భవిష్యత్తుకు బాటలు వేసేది మన ఓటే .ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ ఎన్నికల్లో ప్రజలు తమ భవితను దేశ భవిష్యత్తును తాము నిర్ణయించుకునే అధికారం మరియు అవకాశం ఓటు కలుగజేస్తోంది. మన భవిష్యత్తు ఎన్నికల ఫలితాలపై ఆధారపడి ఉంటుంది. మన శాసనసభ, పార్లమెంటుకు ప్రజలచే, ప్రజల కొరకు, ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడం ప్రజాస్వామ్య దేశంలో మన విధి. రాజ్యాంగం ద్వారా కల్పించబడిన ఓటు హక్కును పొందడం మన అదృష్టం. మన ఓటు ఒక వ్యక్తిని, పార్టీని ఓడించవచ్చు లేదా విజయతీరాలకు చేర్చవచ్చు.

### మన ఓటు కారణంగానే దేశం మారుతున్నది.

గత రెండు లోక్ సభ పర్యాయాలు 'ఓటర్' లు చూపించిన చైతన్యం, విజ్ఞత కారణంగా గత దశాబ్ద కాలంగా దేశంలో సుస్థిరమైన జాతీయ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. పదేళ్ళ క్రితం నిత్యకృత్యమైన స్కాములు నేడు కానరావడం లేదు. నాడు దేశం నలుమూలలలో నిత్యం పేలే బాంబుల మోతలతో సామాన్య ప్రజల మరణాలు, ఆహాకారాలు ఆగిపోయాయి. వాటికి కారణమైన ఉగ్రవాదుల ఆటలు అరికట్టబడ్డాయి. అరాచకవాదుల పునాదులు బుల్డోజరుతో కూల్చివేయబడ్డాయి. ప్రపంచ పటంలో భారతదేశ కీర్తిప్రతిష్ఠలు పతాకశీర్షికకు చేరాయి. ఏ దేశ విదేశాంగ విధానమైనా భారత్ సెంట్రిక్ గా జరిగే కాలం రానే వచ్చింది. ఉద్యోగ ఉపాధి కోసం విదేశాలకు వెళ్లిన మన బిడ్డలు మేం భారతీయులమని సగర్వంగా చెప్పుకునే స్థాయికి చేరాం. మన విద్యార్థులను భద్రంగా తీసుకురావడం కోసమే రెండు దేశాలు యుద్ధానికి తాత్కాలిక విరామమివ్వడం ప్రపంచాన్ని ఆశ్చర్యచకితుల్ని చేసింది. మూడవ ప్రపంచ ఆర్థికశక్తిగా ఎదిగేందుకు అడుగుల్ని వేస్తూనే, పేదరిక నిర్మూలన, రైతుల్ని బలోపేతం చేయడానికి ప్రయత్నాలు సాగుతూనే ఉన్నాయి.అనేక సంవత్సరాలుగా దేశంలో నెలకొని ఉన్న అస్థిరత దీర్ఘకాలిక సమస్యలైన ఆర్టికల్ 370, అయోధ్యలో భవ్యమైన శ్రీ రామ మందిరం నిర్మాణం, ట్రిపుల్ తలాక్ రద్దు, మహిళలు కు చట్ట సభలలో 33శాతం రిజర్వేషన్లు, సిఏఏ అమలు, నూతన జాతీయ విద్యావిధానం తీసుకురావడం సమస్యలను దీటుగా ఎదుర్కోవడం, ప్రజలకు ఉచిత వ్యాక్సిన్ అందించడం, శాస్త్ర సాంకేతిక రంగాలకు ప్రోత్సాహంతో సాధిస్తున్నటువంటి అద్భుతమైన విజయాలు, స్వావలంబన వైపు అడుగులు, యువతకు ఉపాధి మార్గాలు చూపెట్టడం, ౹ాఎతిశ్రీశ్రీ ఎనిటతిజీ అద్భుత ప్రగతి సాధిస్తున్న రైల్వే, రోడ్డు, రవాణా రంగాలు, క్రీడల ప్రోత్సాహంతో అద్భుత విజయాలు సాధిస్తున్నటువంటి క్రీడాకారులు, ఇవి మచ్చుకు కొన్ని మాత్రమే ఇలా ఎన్నో విజయాలు సాధిస్తూ, సమస్యల పరిష్కారం అవుతున్నాయి అంటే దీనికి కారణం విజ్ఞులైన ఓటరు ఇచ్చిన సుస్థిర ప్రభుత్వం కారణంగానే.

### ప్రలోభాలకు లొంగిపోకూడదు .

ప్రజాస్వామ్యంలో ఎంతో పవిత్రమైన విలువగల" ఓటు 'ను అమ్ముకోవడం అంటే మన పతనాన్ని మనం కోరుకోవడమే. పావలాకో-పరకకో, మద్యం ప్యాకెట్ కో – కానుకలకో ఆశపడి ఓటు వేసే ఆ రోజు ప్రలోభాలకు లొంగిపోతే, 1825 రోజుల విలువైన కాలాన్ని అభివృద్ధిని నాశనం చేసుకున్న వాళ్ళమవుతాం. అంతేకాదు మనం ప్రశ్నించే అర్హత కూడా కోల్పోతాం. మన కుటుంబ, దేశ భవిష్యత్తును అవినీతిపరుల చేతుల్లోకి పెట్టి మనం అంధకారంలోకి నెట్టబడుతాం, మంచి పాలకులను ఎన్నుకుంటే మన అభివృద్ధిని, మన భవిష్యత్ తరాలకు మంచి పునాది వేసే అవకాశం లభిస్తుంది.

### ఔెం కు ఓటు వేయద్దు

విద్యాధిక ప్రగతి వాదులు గా చెప్పుకునే కొందరు చేస్తున్న మరో తప్పిదం ఔెంకు ఓటు వేయడం. ఇదేదో గొప్ప విషయమన్నట్లు కొన్ని శక్తులు ప్రచారం చేయడం కారణంగా చాలామంది ఔెం కి ఓటు వేయడాన్ని గొప్పగా భావిస్తున్నారు. నిజానికి ఔెం మీట నొక్కడమంటే, మన ఓటును వ్యర్థం చేసుకోవడమే. ఔెం కి ఓటు వెయ్యడం వల్ల అనర్హుల గెలుపును అడ్డుకోగలమా ? లేదు కదా ? అలాంటప్పుడు ఉన్నవారిలోనే మెరుగైన వారికి ఎందుకు ఓటెయ్యకూడదు ? నిరుపయోగమైన ఔెం ని వదిలేద్దాం. ఉన్నవారిలో మెరుగైన వారికి ఓటు వెయ్యడం ద్వారా మన ఐదేళ్ల భవిష్యత్తును నిర్ణయించడంలో క్రియాశీల పాత్ర పోషిద్దాం.

### 100% ఓటింగ్ లక్ష్యం కావాలి
### - ఓటరు ను చైతన్యం చేయాలి

దేశంలో రావాల్సిన మార్పుల నుంచి అభివృద్ధిని గురించి గంటల కొద్దీ ఉపన్యాసాలు చెప్పే మనలోని కొందరు ఓటు వేయాల్సిన రోజు సెలవు దినంగా భావించి ఇతర పనులలో మునిగిపోతున్నారా? నిజానికి గ్రామీణులు, పెద్దగా చదువుకోని వారికంటే విద్యాధికులే ఓటింగ్ కి దూరంగా ఉంటున్నారు. కేవలం 65 శాతం మంది మాత్రమే దేశ భవిష్యత్తును నిర్ణయిస్తున్నారు . ఇది దేశానికి ప్రమాదకరంఓటువిలువ గురించి ప్రజలను చైతన్య వంతులను చేద్దాం. అందరం ఓటేద్దాం. 100% ఓటింగ్ ను నమోదు చేయిద్దాం.

### దేశాన్ని అస్థిరపరిచే కుట్రలను మన ఓటుతో తుదముట్టించాలి.

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు మే 2 గురువారం గత దశాబ్ద కాలంలో దేశం సాధిస్తున్న విజయాలను, ప్రపంచంలో భారతదేశం అభివృద్ధిని చూసి ఓర్వలేని విదేశీ శక్తులు ప్రాంతం పేరుతోనో, కులం పేరుతోనో, మతం పేరుతోనో, భాష పేరుతోనో, భావజాలం పేరుతోనో మనమధ్య కుంపటి రాజేయడానికి విదేశీ భావజాల గుంటనక్కలు కాచుకుకూర్చున్నారు. దేశంలోని జాతివ్యతిరేకశక్తులు, స్వార్థ హింస రాజకీయ నాయకు లు తుక్డే గ్యాంగ్ లతో కలిసి దేశాన్ని అస్థిర పరిచే కుట్రను నిరంతరం కొనసాగిస్తూనే ఉన్నారు. విదేశీ విద్రోహులు దన్నుతో, ఆర్థిక సహకారంతో టూల్ కిట్ గ్యాంగ్ లు నిర్విరామంగా పనిచేస్తున్నాయి. వీటన్నింటినీ తిప్పికొట్టాల్సిన సమయం రానేవచ్చింది. కుట్రల్ని పాతరేసి అభివృద్ధిని నిరంతరాయంగా కొనసాగించాలంటే దేశ కీర్తిప్రతిష్ఠల ను మరింత ఇనుమడింప చేయాలంటే మే 13న మనమంతా (100%) ఓటింగ్ కోసం కదలాలి. దేశాన్నే గెలిపించాలి. విద్యార్థులు, యువత, మహిళలు నడుంబిగిస్తేనే దేశకీర్తి పతాక ప్రపంచ యవనిక పై రెపరెపలాడుతుంది. భారత్ విశ్వ గురువుగా నిలుస్తుంది. దేశపౌరులుగా మనతో పాటు మనతల్లిదండ్రులను, కుటుంబసభ్యులను, బంధుమిత్రులందరిని ఆలోచింపజేద్దాం. ప్రలోభాలకు లొంగకుండా దేశ అభివృద్ధికి, భవిష్యత్తుకు ఓటేద్దాం, ఓటేపిద్దాం. ప్రజాస్వామ్యాన్ని పండుగలా జరుపుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఏబీవీపీ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు

## కేసీఆర్‌పై నిషేధం ఒక కుట్ర

**నల్గొండ** కేసీఆర్ పై ప్రచార నిషేధం మోడీ, రేవంత్ కుట్రలో భాగమేనన్నారు మాజీ మంత్రి, సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి. వారి విద్వేష ప్రసంగాలు, ఫేక్ వీడియోలు ఈసీ కి కనిపించడంలేదా..? అని అయన ప్రశ్నించారు. కేసీఆర్ బస్సు యాత్రతో రేవంత్, మోడీ లకు వణుకుడు మొదలైందన్నారు. ఓటుకి నోటు కేసు ఇక్కడ ప్రభావితం చేస్తారనే.. ఇతర రాష్ట్రంలోకి మార్చాలని కోర్టును ఆశ్రయించినట్టు జగదీష్ రెడ్డి తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ కార్పొరేటర్

**రంగారెడ్డి** ఎల్బీనగర్ నియోజకవర్గంలోని వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి నీ బీజేపీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి జాయిన్ అయిన సందర్భంగా టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీగౌడ్ మీడియా సమావేశం నిర్వహించారు.111 డివిజన్ లలో బిజెపి పార్టీ కైవాసం చేసుకోవడం జరిగింది.. తదనంతరం జరిగిన ఉప ఎన్నికల్లో బీజేపీ బిఆర్ ఎస్ కుమ్మక్కైన కాంగ్రెస్ పార్టీ లింగోజీ గూడ డివిజన్ గెలుపొందింది. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీలతోనేఎల్బీనగర్ నియోజకవర్గం మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకు నాంది పలుకుతుంది. కాంగ్రెస్ పార్టీ వైపు రాష్ట్ర ప్రజలు చూస్తున్నారు.. బిజేపీ పార్టీ అత్యధిక సీట్లు గెలిస్తే రిజర్వేషన్లు ను రద్దు చేసే ప్లానింగ్ కు సిద్ధంగా ఉంది. తెలంగాణ కు కేంద్రం నుండి తీసుకవచ్చింది ఏమి లేదు గాడిద గుడ్డు తప్ప ప్రధాని నరేంద్ర మోడీ 50 లక్షల కోట్లు ఉన్న అప్పులని 180 లక్షల కోట్లకు చేర్చిన మోడీ, ఇప్పటివరకు తెలంగాణ విభజన చట్ట హామీలను ఏమి నెరవేర్చలేదు. ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రాంతానికి తీసుకవచ్చిన నిధులు ఎన్నో చెప్పాలి. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎల్బీనగర్ నియోజకవర్గం ఆదర్శంగా నిలవాలంటే రోడ్ రవాణా, డ్రెయినేజీ వ్యవస్థ విస్తరించాలి. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటిలు , అభివృద్ధి చూసి కాంగ్రెస్ పార్టీ కి ఆకర్షితులై నచ్చి బిజెపి పార్టీ నాయకులు కాంగ్రెస్ లోకి వస్తున్నారు. శ్రీకాంత్ చారి తల్లి శంకరమ్మ ను అవమానించిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ... కేంద్రంలో బిజెపి పార్టీ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ను మార్చే ప్రయత్నం చేస్తోంది. ??బిజెపి ప్రభుత్వం వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుంది..బీజేపీ పార్టీ మోసపూరిత వాక్యాలకు ప్రజలు మోసపోవొద్దని అన్నారు.

## రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలి

**అల్వాల్** వెంకటాపురం 135 డివిజన్ కార్పొరేటర్ తి సబితా అనిల్ కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి కాలనీ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల ( కార్నర్ మీటింగ్) సమావేశానికి ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారు హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల అందరూ కలిసికట్టుగా ఉండి కష్టపడి పనిచేసి కెసిఆర్ అడుగుజాడల్లో నడుస్తూ బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలుపొందించాలని కోరారు. కార్యకర్తలందరూ ముక్తకంఠంతో సంఘీభావం తెలిపారు. ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి బిఆర్ఎస్కు ఓటు వేసే విధంగా కృషి చేసినట్లయితే రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు సులభం అవుతుందని తెలిపారు . మల్కాజ్గిరి , బొల్లారం రైల్వే చక్రబంధం నుండి విముక్తి పొందాలంటే బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపించాలని కోరారు. మీలో ఒకడిగా ఉంటూ మీ సమస్యలపై పోరాడుతూ మల్కాజ్గిరిని మరింత అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్, రావుల అంజయ్య, శంకర్, సంపత్, మహేందర్, వెంకటస్వామి, అనంత్ మహేందర్ దేవయ్య తాజుద్దీన్ మోసిన్ రమేష్ ముత్యాలు, దేవుడు విశాల్ సాయి జనార్ధన్ నరేష్ రాజేష్ రామ్ వసుంధర అమృత రమాదేవి రాజు నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## సీఎం రమేష్ దగ్గర
# ధనబలం ఉంది

**- నా దగ్గర ప్రజాబలం ఉంది. - బూడి ముత్యాల నాయుడు**

**నర్సీపట్నం** నర్సీపట్నం అభ్యర్థి ఉమాశంకర్ గణేష్ క్యాంపు కార్యాలయంలో అనకాపల్లి వైసీపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు పత్రికా సమావేశంలో మాట్లాడారు. అయ్యన్నపాత్రుడు పంచాయతీరాజ్ మంత్రిగా ఈ ప్రాంతానికి ఎటువంటి అభివృద్ధిని చేయలేదు. సీఎం రమేష్ కి ఈ ప్రాంత సమస్యలు గానీ ప్రాంత ప్రజల మనోభావాలు గాని తెలియవు. ఒక సామాన్య వ్యక్తి నుంచి వేల కోట్లు సంపాదించి అవి దాచుకోవడం కోసమే బిజెపిలో సీఎం రమేష్ చేరారు. డబ్బు సంచులతో నాయకులు కొనొచ్చేమో కానీ వాటర్లను కొనలేరు. రానున్న ఎన్నికల్లో లక్ష ఓట్లు మెజార్టీతో ఎంపీగా నేనే గెలుస్తానని అన్నారు.

## డిసిడబ్ల్యూలో నియమించిన 223 మంది కాంట్రాక్టు ఉద్యోగులను తొలగింపు

**- ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా ఆమోదం**




**న్యూఢిల్లీ :** నిబంధనలు పాటించకుండా ఢిల్లీ మహిళా కమిషన్(డిసిడబ్ల్యూ)లో నియమించిన 223 మంది కాంట్రాక్టు ఉద్యోగులను తొలగించాలన్న ప్రతిపాదనకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా ఆమోదం తెలియచేసినట్లు అధికారులు గురువారంతెలిపారు. నిబంధనలను పాటించకుండా కాంట్రాక్టు పద్ధతిలో నియమించిన 223 మంది ఉద్యోగులను తక్షణమే విధుల నుంచి తొలగించాలని డిసిడబ్లుని ఢిల్లీ ప్రభుత్వానికి చెందిన మహిళా, శిశు అభివృద్ధి శాఖ ఆదేశించినట్లు అధికారులు తెలిపారు. కాగా..ఈ ఉత్తర్వులపై డిసిడబ్లు మాజీ చైర్‌పర్సన్, ఆప్ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మాలివాల్ మండిపడ్డారు.

డిసిడబ్లు కాంట్రాక్టు ఉత్యోగులను తొలగిస్తూ ఎల్ సక్సేనా తుగ్లక్ ఉత్తర్వులు జారీచేశారని ఆమె సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా విమర్శించారు. మహిళా కమిషన్‌లో మొత్తం 90 మంది సిబ్బంది ఉన్నారని, వీరిలో 8 మందికి మాత్రమే ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని, మిగిలిన వారంతా ఒక్కొక్కరు 3 నెలల కాంట్రాక్టుపై పనిచేస్తున్నారని ఆమె తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగులందరినీ తొలగిస్తే మహిళా కమిషన్‌కు తాళం పెట్టాల్సిందేనని ఆమె చెప్పారు. తమ రక్తం, స్వేదంతో ఈ సంస్థను తయారు చేశామని, సిబ్బందిని, రక్షణను కల్పించాల్సింది పోయి దాన్ని సమూలంగా ఎందుకు నాశనం చేస్తున్నారని స్వాతి ప్రశ్నించారు. తాను జీవించి ఉన్నంత వరకు మిళా కమిషన్ మూతపడకుండా కాపాడుతానని ఆమె స్పషం చేశారు. తనను జైలులో పెట్టండి కాని మహిళలను మాత్రం అణచివేయవద్దని ఆమె విజ్ఞప్తి చేశారు.

## పాస్టర్లతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసిన నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

**అనపర్తి :** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి ఎస్ఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గంలోని పాస్టర్లతో ఉమ్మడి కూటమి అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు... ఈ సమావేశానికి తూర్పుగోదావరి జిల్లా ఎంపీ అభ్యర్థి పురందేశ్వరి కుమారుడు జితేష్ పాల్గొన్నారు.

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం ఎస్ ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో అనపర్తి నియోజకవర్గ పాస్టర్లతో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు... ఈ సందర్భంగా మాట్లాడిన నల్లమిల్లి రామకృష్ణారెడ్డి వైసీపీ హయాంలో రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని... ప్రజల్లో బిజెపికి వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక బిజెపిపై వైసీపీ నేతలు అవగాహన లేని వ్యాఖ్యలు చేస్తున్నారని... బిజెపి అధికారంలోకి వస్తే ముస్లింలకు మైనారిటీలకు క్రైస్తవులకు అన్యాయం జరుగుతుందని వ్యాఖ్యలు చేస్తున్నారని... ఈ విధంగా ఎన్ని వ్యాఖ్యలు చేసిన వచ్చే ఎన్నికల్లో బిజెపి కూటమి రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు....

## రామకుప్పం మండలంలో వడగళ్ళ వాన

**చిత్తూరు** కుప్పం నియోజకవర్గంలో ఎండ తీవ్రతకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, ఒకసారిగా వాతావరణంలో మార్పులు రావడంతో వర్షం కురుస్తోంది. మామిడి సీజన్ కావడంతో మామిడి పంటకు భారీ నష్టం వాటిల్లుతుందని రైతులు లబోదిబోమంటున్నారు. కాగా వాతావరణం చెల్లబడిందని ప్రజలు సేద తీరుతున్నారు.

## ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రారంభమైన హోం ఓటింగ్

**మెదక్** ఉమ్మడి మెదక్ జిల్లాలో హోం ఓటింగ్ గురువారం ప్రారంభమయింది. సిద్దిపేట జిల్లాలో అప్లై చేసుకున్న 1183 మందికి నేటి నుంచి మే 6 వరకు హోం ఓటింగ్ జరగనుంది. సంగారెడ్డి జిల్లాలో నేడు, రేపు హోం ఓటింగ్ జరుగుతోంది. 80 ఏళ్ళు దాటిన వృద్ధులు, వికలాంగులకు 12-ఆ ఫామ్ తో ఇంటి వద్ద నుంచే ఓటు వేసే అవకాశం ఎన్నికల కమిషన్ కల్పించింది. సిద్దిపేట జిల్లాలో వృద్ధులు, వికలాంగుల ఇంటికి వెళ్లి ఎన్నికల సిబ్బంది ఓటు వెయిస్తున్నారు. మెదక్ జిల్లాలో 744 మందికి ఈ నెల 5 వరకు ఇంటి వద్దే ఓటు వేసే అవకాశం వుంది

## ఐదేళ్లలో సిఎం జగన్ మోహన్ రెడ్డి రూ.8 లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారు

**- టిడిపి నేత పట్టాభి రామ్ కొమ్మారెడ్డి**

**అమరావతి :** ఐదేళ్లలో సిఎం జగన్ మోహన్ రెడ్డి రూ.8 లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారని టిడిపి నేత పట్టాభి రామ్ కొమ్మారెడ్డి విమర్శించారు. అవినీతికి అడ్డుకట్ట వేస్తే సంక్షేమ కార్యక్రమాలన్నీ అమలు చేయవచ్చని, టిడిపి పాలనలో వస్తే అవినీతిని అరికట్టి ఎపి ఆదాయాన్ని పెంచుతామన్నారు. ఎపి అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి-టిడిపి-జనసేన కూటమి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఐదేళ్లలో జరిగిన అవినీతే వైఎస్ఆర్‌సిపి ఓడిపోవడానికి కారణమవుతుందని ఆయన ఆరోపణలు చేశారు. గత ఐదు సంవత్సరాల నుంచి జగన్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కనిపించడం లేదని పట్టాభి ఎద్దేవా చేశారు.

## జిహెచ్ఎంసి పరిదిలో రూ.37 లక్షల విలువైన మద్యాన్ని పట్టుకున్న పోలీసులు

**హైదరాబాద్ :** జిహెచ్ఎంసి పరిదిలో బాచుపల్లి, షేట్‌బషీరాబాద్, బాలానగర్ ప్రాంతంల్లో భారీ మొత్తంలో మద్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. సైబరాబాద్‌లో రూ.37 లక్షల విలువైన మద్యాన్ని ఎస్‌ఒటి పోలీసులు పట్టుకున్నారు. వివిధ ప్రాంతాలలో నాలుగు వేల లీటర్ల మద్యాన్ని పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు ఎక్కడికక్కడ విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. ఈ తనిఖీలలో భారీగా డబ్బు, మద్యం, బంగారాన్ని పోలీసులు పట్టుకుంటున్నారు.

## బిజెపికి భయపడేదే లేదు...

**- దానం నాగేందర్**

**హైదరాబాద్** దేశంలో బిజెపి పార్టీ తిరిగి అధికారంలోకి వస్తే , ఎస్సీ, ఎస్టి, బిసి, మైనార్టీలకు తిప్పలు తప్పవని సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీరామ్ నగర్ లో ఆయన ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అభివృద్ధి చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. మరోవైపు నియోజకవర్గ అభివృద్ధిని మరచి నేరగాళ్ల అభివృద్ధిని ఆయన ఆకాంక్షించారని మండిపడ్డారు. రౌడీ షీటర్ల ను పెంచి పోషించి తన వ్యతిరేకులపై దాడి చేయించిన దుర్మార్గుడు మాగంటి గోపీనాథ్ అని ఆయన దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులరిజం కలిగినదని, ఈ పార్టీలో అన్ని వర్గాల ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్రం ఉంటుందని ఆయన అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే జూబ్లీహిల్స్ ప్రాంతంలో మన ఎమ్మెల్యే లేని లోటును తీరుస్తానని మాట ఇచ్చారు. బిజెపి మాటలు ప్రజలు పట్టించుకోవద్దని, వారు కుల మతాల మధ్య చిచ్చు పెట్టి పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుచూపు కలిగిన నేత అని ప్రతి ఒక్కరిని అభివృద్ధి చేసి తీరుతాడని హామీ ఇచ్చారు. గత కొన్ని సంవత్సరాలుగా సికింద్రాబాద్ పార్లమెంట్ ఎంపీగా ఉన్న కిషన్ రెడ్డి జూబ్లీహిల్స్ కు ఏం చేశారు ఆలోచించుకోవాలని ఆయన అన్నారు.

## ప్రజలకు అండగా పోలీసులు...

**- ఎలాంటి భయాందోళనకు గురికాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలి.**

**- బోరబండలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన పోలీసులు**

**హైదరాబాద్** ఓటర్లందరూ స్వచ్ఛందంగా వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలీసులం ప్రజలకు అండగా ఉంటామని బోరబండ పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేంద్ర బలగాలతో పాటు బోరబండ పోలీసులు సైట్ 3, సైట్ 1 పలు ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ వీరశేఖర్ మాట్లాడుతూ ప్రజలకు శాంతి భద్రతలు కల్పించేందుకు పోలీసులు నిత్యం ప్రజలకు అండగా ఉంటామన్నారు. బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు పై స్థాయి అధికారుల సలహాలు సూచనల మేరకు సమన్వయంతో గట్టి భద్రత ఏర్పాట్లు చేసున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా తమ ఓటును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## దక్షిణ భారతంలో పుంజుకున్న బీజేపీ

**రంగారెడ్డి** గతంలో పార్లమెంటు ఎన్నికల కంటే ప్రస్తుతం సౌత్ ఇండియాలో కూడా బిజెపి బాగా పుంజుకుందని చేవెళ్ల పార్లమెంటు బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కర్ణాటక, తమిళనాడు, కేరళ, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర లలో బిజెపి ఎంపీ స్థానాలలో విజయం సాధిస్తారని కొండ అన్నారు. ఎన్నికల ప్రచారం భాగంగా శేరిలింగంపల్లి లోని పలు ప్రాంతాలు పర్యటించిన విశ్వేశ్వర్ రెడ్డి కేంద్రంలో మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు బిజెపి అభ్యర్థుల గెలుపుకి దోహదపడతాయని చెప్పారు. చందానగర్ పీజే ఆర్ స్టేడియం. లింగపల్లి హుడా ట్రేడ్ సెంటర్ జీహెచ్ఎంసీ పార్కు, లక్ష్మి విహార్ కాలనీల్లో విశ్వేశ్వర్ రెడ్డి ప్రచారం చేశారు. సందర్భంగా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కంటే సౌత్ ఇండియాలో బిజెపి బలపడిందని దీంతో బిజెపికి 400పై చిలుకు ఎంపీ స్థానాలను గెలుచుకుంటామన్నారు. తాను ప్రచారంలో భాగంగా వివిధ ప్రాంతాల్లో శేర్లింగంపల్లి పర్యటిస్తున్నప్పుడు అనేక కాలనీలో కనీసం వసతులలేని దృశ్య కలచివేశాయన్నారు. మౌలిక సదుపాయాలు కల్పించడంలో టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు విఫలమయ్యారని విమర్శించారు. ఎన్నికల్లో గెలుపొందిన తర్వాత ప్రథమంగా మౌలిక వసతులు కల్పనకే అధిక ప్రాథమిక ఇస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## జనసేన గాజు గ్లాసు గుర్తుపై టీడీపీ అత్యవసర పిటిషన్

**- గాజు గ్లాసు గుర్తు ఫ్రీ సింబల్ జనసేన పార్టీకి రిజర్వ్ చేయలేము**

**- అందుకు సమయం మించిపోయింది ... ఎన్నికల సంఘం కీలక వ్యాఖ్యలు**

**విజయవాడ** గాజు గ్లాసు గుర్తును తాము పోటీ చేయని ప్రాంతాల్లో ఎవరికీ కేటాయించవద్దని జనసేన పిటిషన్ దాఖలు చేయగా, ఏపి హైకోర్టులో పాక్షిక ఊరట మాత్రమే లభించిన సంగతి తెలిసిందే. గాజు గ్లాసు గుర్తు అంశంపై తెలుగుదేశం పార్టీ కూడా అత్యవసర పిటిషన్ దాఖలు చేసింది. గాజు గ్లాసు గుర్తును జనసేన అభ్యర్థులకు కాకుండా ఇతరులకు కేటాయిస్తే కూటమి అభ్యర్థులకు తీవ్ర నష్టం కలిగే అవకాశం ఉందని టిడిపి ఆందోళన చెందుతోంది.టిడిపి పిటిషన్ పై నేడు ఏపి హైకోర్టులో విచారణ జరిగింది.

ఈ సందర్భంగా ఎన్నికల సంఘం కీలక వ్యాఖ్యలు చేసింది. గాజు గ్లాసు గుర్తు ఫ్రీ సింబల్ అని, ఈ గుర్తును ఏపి వ్యాప్తంగా కేవలం జనసేన పార్టీకి రిజర్వ్ చేయలేమని, అందుకు సమయం మించిపోయిందని స్పష్టం చేసింది.ఎన్నికల ప్రక్రియ ఇప్పటికే మొదలై కొనసాగుతోందని, గుర్తుల కేటాయింపు కూడా జరిగిందని, ఇతరులకు కేటాయించిన ఎన్నికల గుర్తును ఈ దశలో మార్చలేమని ఈసి వెల్లడించింది. పిటిషనర్ కోరిన విధంగా చేస్తే ఎన్నికలు జరిగేంత వరకు పిటిషన్లు వస్తూనే ఉంటాయని తెలిపింది. అనంతరం, ఏపి హైకోర్టు తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది.

# లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్ అయిపోయింది

చెందిన కీలక నేత మరియా ఆలం చేసిన ఓట్ జిహాద్ వ్యాఖ్యలు ప్రస్తుతం దేశంలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. అయితే మరియా ఆలం వ్యాఖ్యలపై తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రస్తావిస్తూ ఇండియా కూటమిపై తీవ్ర విమర్శలు చేశారు. గుజరాత్‌లోని ఆనంద్ ప్రాంతంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రసంగించిన ప్రధాని మోదీ మరియా ఆలంపై, ఇండియా కూటమిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇండియా కూటమి చేసిన ప్లాన్‌ను మరియా ఆలం బయటికి చెప్పారని ప్రధాని ఆరోపించారు. ముస్లింలు ఓట్ జిహాద్‌కి వెళ్లాలని అందుకు ఇండియా కూటమికి ఓటు వేయాలని మరియా ఆలం కోరారని తెలిపారు. మదర్సా నుంచి బయటకు వచ్చిన పిల్లల నుంచి కాకుండా ఓ చదువుకున్న కుటుంబం నుంచి వచ్చిన మహిళ ఇలాంటి వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. ముస్లింలంతా కలిసి ఓటు వేయాలని ఇండియా కూటమి చెబుతోందని ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని అవమానపరిచిందని ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఇక మరియా ఆలం చేసిన ప్రకటనను కాంగ్రెస్ పార్టీ నేతలు గానీ ఇండియా కూటమి నేతలు గానీ ఎవరూ వ్యతిరేకించలేదని ప్రధాని మోదీ తెలిపారు. ఒక వైపు ఇండియా కూటమి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలను విభజించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తోందని మరోవైపు ఓట్ జిహాద్ నినాదాన్ని లేవనెత్తుతోందని పేర్కొన్నారు. ఇలాంటి వ్యాఖ్యల ద్వారా వారి ఉద్దేశాలు ఎంత ప్రమాదకరంగా ఉన్నాయో తెలుస్తున్నాయని ప్రధానమంత్రి చెప్పారు. సమాజ్ వాదీ పార్టీకి చెందిన మరియా ఆలం కాంగ్రెస్ నేత సల్మాన్ ఖుర్షీద్‌కు స్వయానా మేనకోడలు. ఇటీవల ఉత్తరప్రదేశ్ ఫరూఖాబాద్‌లో జరిగిన ఓ ర్యాలీలో మాట్లాడిన మరియా ఆలం ఓట్ జిహాద్‌కి పిలుపునివ్వడం తీవ్ర వివాదానికి కారణం అయింది. ముస్లిం ఓటర్లు ఓటు జిహాద్ ప్రారంభించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ ప్రభుత్వాన్ని తొలగించేందుకు ఓట్ జిహాద్ ఒక్కటే మార్గమని మరియా ఆలం చెప్పారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉన్నాయని ప్రజలు అంటున్నారు కానీ మానవత్వం ప్రమాదంలో ఉందని తాను చెబుతానని మరియా ఆలం పేర్కొన్నారు. మరియా ఆలం చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపగా రంగంలోకి దిగిన ఉత్తర్‌ప్రదేశ్ పోలీసులు మరియా ఆలంతో పాటు ఆ ర్యాలీకి ముఖ్య అతిథిగా హాజరైన సల్మాన్ ఖుర్షీద్‌లపై కేసులు పెట్టారు. వివిధ వర్గాల మధ్య శతృత్వాన్ని ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలతో కేసు నమోదైంది. అయితే మరియా ఆలం చేసిన ఓట్ జిహాద్ వ్యాఖ్యలను సల్మాన్ ఖుర్షీద్ సమర్థించడం గమనార్హం.

# బీఆర్ఎస్ మూలాలపై గురి పెట్టనున్న రేవంత్

ఎంపీటీసీలు, జడ్పీటీసీల కాలపరిమితి కూడా వచ్చే జూన్ మూడుతో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఎంపీ ఎన్నికలైన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, ఈ విషయంలో ఎలాంటి ఆలస్యం చేయొద్దని సర్కారు ఆదేశించింది. ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం సంబంధిత కార్యచరణను చేపట్టిందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. బీఆర్ఎస్ హయాంలో తండాలను పంచాయతీలుగా మార్చారు. వాటితోపాటు కొన్ని శివారు ప్రాంతాలను కూడా పంచాయతీలుగా ఏర్పాటు చేశారు. పాత వాటితోపాటు కొత్తవాటి జాబితా, ఓటర్లు, పోలింగ్ బూత్‌ల సంఖ్య తదితరాంశాలపై ఇప్పటికే అధికారులు కసరత్తు చేస్తున్నారు.

### ఎమ్మెల్సీ ఎన్నికపై కూడా ప్రత్యేక దృష్టి

నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి కూడా ఎన్నిక ప్రక్రియ ప్రారంభమయింది. గురువారం నుంచి నామినేషన్లు స్వీకరిస్తున్నారు. అభ్యర్థిగా తీన్మార్ మల్లన్నను ఖరారు చేశారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో రాజీనామా చేయాల్సి వచ్చింది. అందువల్ల అక్కడ ఉప ఎన్నిక జరగబోతుంది. ఇటు స్థానిక సమరం, అటు ఎమ్మెల్సీ సమరం ఈ రకంగా లోక్‌సభ ఎన్నికల తర్వాత కూడా రాష్ట్రంలో ఎలక్షన్ ఫీవర్ కొనసాగనుంది. స్థానిక సంస్థల ఎన్నికలు అంటే అధికార పార్టీకి అడ్వాంటేజ్ గా ఉంటాయని చెప్పాల్సిన పని లేదు. ఎలా గెలవాలో గతంలో కేసీఆర్ చూపించారు. రేవంత్ అంతకు రెండింతలు చేస్తారన్న అంచనాలు ఉన్నాయి.

### బీఆర్ఎస్ క్యాడర్ ను కాపాడుకోవడం కష్టమే

పార్లమెంట్ ఎన్నికల్లో మంచి సీట్లు సాధిస్తే బీఆర్ఎస్ గట్టిగా పోరాడే అవకాశం ఉంది. లేకపోతే ఇబ్బందులు పడుతుంది. గ్రామ స్థాయిలో ఉన్న పార్టీ సానుభూతిపరుల్ని కూడా కాపాడుకోవడం బీఆర్ఎస్ కు పెను సవాల్ గా మారనుంది. మామూలుగా అయితే కాంగ్రెస్ కాకపోతే బీఆర్ఎస్ కాబట్టి ఆ పార్టీలో ఉండలేని వాళ్లు బీఆర్ఎస్ లో ఉంటారనుకుంటారు కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. బీజేపీ ప్రత్యామ్నాయంగా ఉంది. కాంగ్రెస్ తో పడని వాళ్లు బీజేపీ నుంచి పోటీ చేస్తారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి లీడర్లు గుడ్ బై చెప్పి స్థానిక ఎన్నికల్లోనూ ఉనికి కోల్పోతే బీఆర్ఎస్ పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో ఊహించడం కూడా కష్టమే. రేవంత్ కు కావాల్సింది కూడా అదే.

# రోదసీ నుంచి మిస్టరీ సందేశం

సైకీ 16 స్పేస్‌క్రాఫ్ట్ ఆ లేజర్ సందేశం పంపినట్టు తెలిపింది. 'సైకీ 16' అనే గ్రహశకలంపై పరిశోధనలకు గత ఏడాది అక్టోబర్‌లో ఈ స్పేస్‌క్రాఫ్ట్‌ను నాసా ప్రయోగించింది. అందుకే దానికి సైకీ అనే పేరును సూచించారు. అంగారకుడు, బృహస్పతి గ్రహాల మధ్య ఉన్న ఆ గ్రహశకలంలో రోదసీలోనే అరుదైన మూలకాలు ఉన్నట్టు శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. సైకీ స్పేస్‌క్రాఫ్ట్‌లోని డీప్ స్పేస్ ఆప్టికల్ కమ్యూనికేషన్స్ వ్యవస్థ (డీఎస్ఓసీ) ద్వారా సుదూర అంతరిక్షంలోకి లేజర్ కమ్యూనికేషన్లను ప్రయోగిస్తారు. ప్రస్తుతం ఉన్న రేడియో తరంగాల కంటే ఈ కమ్యూనికేషన్ విధానం అత్యంత వేగవంతంగా ప్రయాణిస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. సైకీ స్పేస్‌క్రాఫ్ట్‌లో ఉన్న లేజర్ వ్యవస్థ సుమారు 140 మిలియన్ల మైళ్ల దూరం నుంచి డేటాను బదిలీ చేసింది అంటే, భూమి, సూర్యుడికి మధ్య ఉన్న దూరానికి ఇది 1.5 రెట్లు ఎక్కువ. సైకీలోని డీఎస్ఓసీ, రేడియో ట్రాన్స్‌మిటర్‌తో విజయవంతంగా అనుసంధానం చేసింది. ఇది అంతరిక్ష నౌక నుంచి నేరుగా భూమికి సమాచారం, ఇంజనీరింగ్ డేటాను ప్రసారం చేయడానికి అవకాశం కల్పిస్తుంది. లేజర్ డేటా గురించి నాసా జెట్ ప్రొపల్షన్ ల్యాబొరేటరీలోని ప్రాజెక్ట్ ఆపరేషన్స్ చీఫ్ మీరా శ్రీనివాసన్ మాట్లాడుతూ... ఏప్రిల్ 8న 10 నిమిషాల లేజర్ డేటాను డౌన్‌లింక్ చేసినట్టు వెల్లడించారు. ఆ నకిలీ డేటా లేజర్ కమ్యూనికేషన్ ద్వారా ప్రసారమైంది, వాస్తవ సమాచారం నాసా డీప్ స్పేస్ నెట్‌వర్క్ లో ప్రామాణిక రేడియో-ఫ్రీక్వెన్సీ కమ్యూనికేషన్ సాయంతో గ్రౌండ్ కంట్రోల్‌కి చేరింది. సాంప్రదాయ పద్ధతుల కంటే లేజర్ కమ్యూనికేషన్లు మెరుగ్గా, సమర్థవంతంగా పనిచేస్తుందా? లేదా? అంచనా వేయడం దీని లక్ష్యమని తెలిపారు. ఏప్రిల్ 8 న సైకీ స్పేస్‌క్రాఫ్ట్ 25 ఎంబీపీఎస్ వేగంతో డేటాను ట్రాన్స్‌మిట్ చేసినట్లు తేలింది. మిషన్ లక్ష్యం కనీసం 1ఎంబీపీఎస్ కాగా దానికి మించి 24 రెట్లు విజయవంతమైంది. ప్రస్తుతం సైకీ స్పేస్‌క్రాఫ్ట్ పనితీరు సక్రమంగా ఉందని, ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తలేదని నాసా ప్రకటించింది.

# వివేకా హత్యకేసు నిందితులొకవైపు ధర్మమొకవైపు

కడప (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ ఎన్నికలలో వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసు ప్రధానంగా చర్చనీయాంశంగా మారుతుంది. కడప కోర్టు వివేకా హత్య కేసుకు సంబంధించి ఎటువంటి వ్యాఖ్యలు చేయకూడదని వైయస్ షర్మిల, సునీతలతో పాటు అన్ని పార్టీలవారికి ఆదేశాలు జారీ చేసినప్పటికీ వాటిని బేఖాతరు చేస్తూ తాజాగా వైఎస్ షర్మిల మళ్లీ వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసుకు సంబంధించి సంచలన వ్యాఖ్యలు చేశారు.కడప జిల్లా పెద్దముడియం మండలంలో షర్మిల ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తూ ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి పైన విమర్శనాస్త్రాలను సంధించారు. రాముడికి లక్ష్మణుడు ఎలాగో వైఎస్ రాజశేఖర్ రెడ్డికి వైయస్ వివేకానంద రెడ్డి అలాగే అని చెప్పిన షర్మిల వివేకానంద రెడ్డిని ఏడు సార్లు గొడ్డలితో క్రూరంగా నరికి దారుణంగా హతమార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. వివేకానంద రెడ్డి హత్య జరిగి ఐదేళ్లు అయిపోయిందని, ఇంతవరకు ఆ హత్య కేసులో ఎటువంటి న్యాయం జరగలేదని షర్మిల పేర్కొన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి గారికి వివేకానంద రెడ్డి అంటే ఎంతో ఇష్టమని, ఇక అటువంటి వ్యక్తిని చంపిన వారిని వైఎస్ జగన్ కాపాడుతున్నారు అంటూ వైయస్ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. వివేకానంద రెడ్డి హత్యకు సంబంధించిన ప్రతి ఆధారం సిబీఐ వద్ద ఉందన్నారు.

ఆయనను ఎవరు హత్య చేశారో రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి తెలుసని వైయస్ షర్మిల పేర్కొన్నారు. వైయస్ వివేకా హత్య కేసులో వైఎస్ అవినాష్ రెడ్డి నిందితుడని కూడా జగన్ కు తెలుసనీ, అవినాష్ రెడ్డిని అరెస్టు చేయాలని సిబిఐ అధికారులు ప్రయత్నించినప్పుడు అక్కడ కర్ఫ్యూ వాతావరణం సృష్టించారని, అవినాష్ ను అరెస్ట్ చేయకుండా జగన్ అన్ని విధాల అడ్డు పడ్డారని వైయస్ షర్మిల విమర్శించారు.

వివేకా హత్య కేసు నిందితులను జగన్ వెనకేసుకొస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వివేకా హత్య కేసును సిబిఐ విచారణ జరుపుతుంటే జగన్ ఎందుకు భయపడుతున్నారో చెప్పాలని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సీబీఐ విచారణ కోరిన జగన్, అధికారంలోకి రాగానే వద్దన్నారని షర్మిల గుర్తు చేశారు. వివేకా హత్య కేసు నిందితులు ఒకవైపు, న్యాయం, ధర్మం మరోవైపు నిలబడి ఉన్నామని, కొంగు చాచి అడుగుతున్నానని, న్యాయం వైపు నిలబడమని వైఎస్ షర్మిల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మీ బిడ్డగా ఇక్కడే ఉంటానని, మీ బలం, మీ గొంతు గా ఉంటానని షర్మిల పేర్కొన్నారు. నా జీవితాన్ని మీకే అంకితం చేస్తానని చెప్పిన షర్మిల తమకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# 'జగన్ కోసం సిద్ధం' అంటూ కొత్త కార్యక్రమానికి శ్రీకారం

కొనసాగిస్తున్నారు. విశ్వసనీయత గురించి ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. ఇదే సమయంలో జగన్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. మరో పది రోజుల్లో పోలింగ్ జరగనున్న వేళ కూటమిని ఫిక్స్ చేసే వ్యూహాన్ని అమలు చేస్తున్నారు.

### వైసీపీ కొత్త ప్రచారం

టీడీపీ కూటమి, వైసీపీ ఇప్పటికే తమ మేనిఫెస్టోలను ప్రకటించాయి. జగన్ నవరత్నాలను కొనాగిస్తూనే అమ్మఒడి, రైతు భరోసా, పెన్షన్ పెంపుతో ప్రజల్లోకి మరోసారి తీర్పు కోసం వెళు న్నారు. టీడీపీ కూటమి మేనిఫెస్టోలో పలు హామీలు ఇచ్చారు. బీసీ,ఎస్సీ, ఎస్టీ,మైనార్టీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చారు. జగన్ ప్రతీ సభలో చంద్రబాబు హామీలను నమ్మవద్దని 2014లో ఇదే తరహాలో చెప్పిన హామీలను అమలు చేయలేదని చెబుతున్నారు. ఇదే సమయంతో తన మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. ఈ తరహా ప్రచారం కొనసాగిస్తూనే ప్రచారంలో మిగిలిన సమయంలో కొత్త తరహాలో ప్రజల ముందుకు వెళ్లేలా తాజాగా నిర్ణయించారు.

### మేనిఫెస్టోతో ప్రతీ ఇంటికి

వైసీపీ నవరత్నాల ప్లస్ మేనిఫెస్టోలోని అంశాలను ప్రతి గడపకూ వెళ్లి, ప్రతి ఓటరుకు వివరించాలని డిసైడ్ అయ్యారు. బీసీలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, అగ్రవర్ణాల్లోని నిరుపేదలు అంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, పట్టణాలు, పల్లెల్లోని ప్రతి ఇంటికి తీసుకెళ్లేలా కార్యాచరణ నిర్ణయించారు. వెంటనే దీనిని ప్రారంభించాలని ఆదేశించారు.దీంతో జగన్ కోసం సిద్ధం నినాదంతో పార్టీ క్యాడర్ ముందుకెళ్తుంది. అదే సమయంలో టీడీపీ, జనసేన మేనిఫెస్టోకు బీజేపీ మద్దతు లేదనే అంశంతో పాటుగా సాధ్యం కాని హామీలను చంద్రబాబు ఇచ్చారనేది ఈ ప్రచారంలో వైసీపీ శ్రేణులు ప్రధానంగా వివరించనున్నారు. అటు జగన్ ప్రచారంలో విశ్వసనీయత గురించి ప్రశ్నిస్తున్నారు.

### కూటమిని టార్గెట్ చేస్తూ

టీడీపీ కూటమి ప్రకటించిన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల గురించి చర్చ జరుగుతోంది. వైసీపీకి మించిన సంక్షేమం అందిస్తామని టీడీపీ చెబుతోంది. ఇదే సమయంలో అసలు టీడీపీ, జనసేన మేనిఫెస్టోకు కలిసి పోటీ చేస్తున్న బీజేపీ నమ్మటం లేదని వైసీపీ వాదిస్తోంది. ఈ నెల 13న పోలింగ్ జరగనుంది. ప్రచారానికి మరో 9 రోజుల సమయం మాత్రమే ఉంది. ఈ సమయంలోనే మేనిఫెస్టోను ప్రతీ ఇంటికి తీసుకెళ్లి ఓటర్ల మద్దతు కూడగట్టాలని వైసీపీ వ్యూహంగా కనిపిస్తోంది. దీంతో ఇప్పుడు ఎన్నికల వేళ వైసీపీ వ్యూహం ఎంత వరకు ఫలిస్తుందనేది ఆసక్తి కరంగా మారుతోంది.

# తెలంగాణకు కాంగ్రెస్ 'స్పెషల్ మేనిఫెస్టో'

మేనిఫెస్టోలో చోటు దక్కనున్నట్లు సమాచారం. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో 6 గ్యారంటీల మంత్రం పనిచేయడంతో లోక్‌సభ స్పెషల్ మేనిఫెస్టోపై రాజకీయ వర్గాలు, ప్రజల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.లోక్ సభ ఎన్నికల కోసం మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ముఖ్యమైన హామీల వివరాల్లోకి వెళితే మహిళలకు ఉద్యోగాలలో 50% రిజర్వేషన్లు, మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం, రైతుల కోసం పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత ,రైతుల రుణమాఫీ, వ్యవసాయ పరికరాల జిఎస్టి మినహాయింపు, రైల్వేల ప్రైవేటీకరణ రద్దు తదితర అంశాలున్నాయి. యువతకు, సామాన్యులకు పెద్దపీట బీహార్ తరహాలోనే దేశవ్యాప్తంగా కుల గణన, నిరుద్యోగులకు 30 లక్షల ఉద్యోగాలు, 5000 కోట్ల రూపాయలతో యువతకు స్టార్టప్ ఫండ్, నిరుద్యోగ భృతి ద్వారా జాబ్ లేని యువత ఖాతాల్లోకి నగదు బదిలీ, చిన్న తరహా పరిశ్రమల రుణాలను కొంత మాఫీ చేసి, తక్కువ వడ్డీకి రుణాలను ఇవ్వడం, విద్య రుణాల వడ్డీ రేటు తగ్గింపు, దేశవ్యాప్తంగా ఎనిమిది కోట్ల కాంగ్రెస్ గ్యారెంటీ కార్డుల పంపిణీ తదితర హామీలున్నాయి.

# జగన్ ఇలాంటి వాడు ఇంట్లో ఉంటే ఇబ్బంది లేదు

ఆయన తీరు ఒక సైకో లాగా ఉంటుంది అని వివరించారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కొడుకును భరించలేక బెంగళూరు పంపించేశాడని వెల్లడించారు. చెల్లెలికి ఆస్తిలో వాటా ఇవ్వనివాడు, కన్నతల్లికి తిండి పెట్టని వాడు నీకు నాకు ఏమైనా చేస్తాడా? గౌరవం తెలియని వ్యక్తి, సంస్కారం నేర్చుకోని వ్యక్తి ముఖ్యంగా విధ్వంసకారుడు అని వివరించారు. ఇలాంటివాడు ఒక ఇంట్లో ఉంటే ఇబ్బంది లేదు, కానీ ఒక ఊర్లో ఉంటే ఆ ఊరు నాశనం అవుతుంది, ఒక రాష్ట్రానికే ముఖ్యమంత్రి అయితే ఆ రాష్ట్రం అతలాకుతలం అవుతుంది అని చంద్రబాబు పేర్కొన్నారు. "ఇవాళ రాష్ట్రంలో జరుగుతోంది ఇదే. ఇతడొక దోపిడీదారుడు, ఒక బందిపోటు. మొత్తం సంపద అంతా ఇతడికే కావాలి. ఇంత బరితెగించిన వ్యక్తిని ఎప్పుడూ చూడలేదు. ఇసుక మొత్తం దోచేశాడు. ఇతడు నాటకాల్లో దిట్ట. మోసాల్లో చాలా తెలివైనవాడు. నేరాలు ఘోరాలు చేయడంలో పీహెచ్ డీ చేశాడు అభివృద్ధి చేయడంలో జీరో. ఈయన నవరత్నాలు అంటున్నాడు, ఆ నవరత్నాలు ఏంటో తెలుసా.? నవరత్నాల్లో ఒక రత్నం ఇసుక మాఫియా, రెండో రత్నం మద్యం మాఫియా, మూడో రత్నం భూ మాఫియా, నాలుగో రత్నం మైనింగ్ మాఫియా, ఐదో రత్నం హత్యా రాజకీయాలు, ఆరో రత్నం ప్రజల ఆస్తుల కబ్జా, ఏడో రత్నం ప్రభుత్వం టెర్రరిజం-సెటిల్మెంట్లు, ఎనిమిదో రత్నం దాడులు-కేసులు, తొమ్మిదో రత్నం శవరాజకీయాలు-డ్రామాలు-గులకరాళ్ల నాటకాలు ఇవీ ఈయన రత్నాలు. ఇలాంటి వ్యక్తి మనకు కావాలా? అందుకే ఏమీ చెప్పుకోలేక ఇష్టానుసారం మాట్లాడుతున్నాడు. ఇవాళ మాట్లాడుతున్నాడు, ఆయన భూమి ఇస్తాడంట భూమిని కొట్టేయడంట మరి ఇడుపులపాయలో 360 ఎకరాలు కొట్టేసింది మీ కుటుంబమే కదా! అనంతపురం జిల్లా లేపాక్షిలో 10 వేల ఎకరాలకు టెండర్ పెట్టాడు. గుంటూరులో వాన్ పిక్ సిటీ 28 వేల ఎకరాలకు టెండర్ పెట్టాడు. కడపలో బ్రహ్మణి స్టీల్స్ పేరుతో 10 వేల ఎకరాలకు టెండర్ పెట్టే పరిస్థితికి వచ్చాడు. ఇంకా శ్రీరంగనీతులు మాట్లాడుతున్నాడు నోట్లో వేలు పెడితే కూడా కొరకలేడంట అంత మంచోడంట! అంత మంచోడు మనకు అవసరమా? కడపలో ముగ్గురు మారీచులు ఉన్నారు. ఒకాయన ఎమ్మెల్యే, ఒకాయన మేయర్ సురేశ్, మరొకాయన రవీంద్రనాథ్ రెడ్డి. వీరు ముగ్గురు కడపను నాశనం చేస్తున్నారు. ఇక్కడొక మంత్రి ఉన్నా ముస్లింలను చంపేస్తున్నా పట్టించుకోడు" అంటూ చంద్రబాబు ధ్వజమెత్తారు.

# మామ, అల్లుడు పాపాల భైరవుల్లా పీడిస్తున్నారు

హరీశ్ రావు ఏం చూసి ఆయనకు టిక్కెట్ ఇచ్చారు? నగదే కదా, ఎక్కడివి ఇవన్నీ? మీ భూములు గుంజుకొని మీ భూముల మీద వ్యాపారం చేసి మీ ప్రాంతాన్ని కొల్లగొట్టి మీ ప్రాంతంలో వందల ఎకరాలు ఆక్రమించుకున్న వాడు ఎవడయ్యా, వెంకట్రామిరెడ్డి కాదా? వారి కంపెనీ పేరు రాజ్ పుష్ప కాదా? కూతవేటు దూరంలో వందల ఎకరాలను కొల్లగొట్టి కలెక్టర్‌గా ఉండి మీ ఉసురు తీసినోడు మిమ్మల్ని హింసించినోడు మిమ్మల్ని చెట్టుకొకరిని కట్టి కొట్టినవాడు నాడు నిజాం వద్ద ఖాసీం రిజ్వీ ఎట్లనో ఈ కేసీఆర్, హరీశ్ వద్ద వెంకట్రామిరెడ్డి మీ జీవితాలతో చెలగాటం ఆడినోడు కాదా? ఇవాళ అలాంటి వాడిని కరీంనగర్ నుంచి దించి మీ వద్ద ఎంపీగా నిలబెడితే మీరు అమాయకులా, మీకు ఆలోచన లేదా? ఇంతపెద్ద మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలో నిలబెట్టగలిగే ఒక్క సన్నాసి లేడా? అని నేను అడుగుతున్నాను. ఈ సన్నాసులు.. ఈ సోయిలేనోళ్లు, ఈ దద్దమ్మలు ఈ నీచులు మీమీద పెత్తనం చేస్తున్నారు.. అలాంటి వెంకట్రామిరెడ్డికి డిపాజిట్ గల్లంతు చేయాలని సిద్దిపేట సోదరులను అడుగుతున్నాన'ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు.రంగనాయకసాగర్‌లో మీ భూములు గుంజుకొని రంగనాయకసాగర్‌లో ఫామ్ హౌస్ కట్టుకున్నోళ్లు మీకు కావాలా? అని ప్రశ్నించారు. సిద్దిపేటలో కాంగ్రెస్ జెండా ఎగురాలని పిలుపునిచ్చారు. ఇక్కడ కౌన్సిలర్‌గా నామినేషన్ వేయాలన్నా, సర్పంచ్‌గా పోటీ చేయాలన్నా, ఎమ్మెల్యేగా నిలబడాలన్నా భయపడాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఆరునూరైనా మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురాలన్నారు. సిద్దిపేటను 45 ఏళ్లుగా పాపాల భైరవుల్లా మామ, అల్లుడు పట్టి పీడిస్తున్నారని విమర్శించారు. వారి నుంచి ఈ ప్రాంతానికి విముక్తి కలిగించేందుకే తాను వచ్చానన్నారు. ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించిన ఇందిరాగాంధీ ఎన్నో పరిశ్రమలు తీసుకువచ్చారన్నారు. సిద్దిపేట గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగురువేయకపోతే శాశ్వతంగా బానిసత్వంలోకి వెళతామని హెచ్చరించారు. మొదటిసారి ఇక్కడ గడీల పాలనను బద్దలు కొట్టే అవకాశం వచ్చిందన్నారు. 'హరీశ్ రావూ నీ రాజీనామా పత్రాన్ని సిద్ధంగా ఉంచుకో, పంద్రాగస్ట్ వరకే నీ ఆటల'ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా సిద్దిపేటలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్న ముఖ్యమంత్రి మాట్లాడుతూ పంద్రాగస్ట్ నాటికి రూ.2 లక్షల రైతు రుణమాఫీని చేస్తున్నామన్నారు. తన హామీని నెరవేర్చుకున్న తర్వాత హరీశ్ రావు రాజీనామా చేస్తే సిద్దిపేట నుంచి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తానన్నారు. 2 లక్షల రుణమాఫీ చేయగానే సిద్దిపేటలో లక్ష మందితో భారీ సమావేశం నిర్వహిస్తానన్నారు. సిద్దిపేట శనీశ్వరరావును పాతాళానికి తొక్కే బాధ్యత తనదే అన్నారు. ఆగస్ట్ 15 తర్వాత సిద్దిపేటకు స్వాతంత్ర్యం రాబోతుందన్నారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి తన మంత్రివర్గంలో చోటు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణకు ఇప్పటి వరకు ఇచ్చింది గాడిద గుడ్డు అని ఎద్దేవా చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని విమర్శించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు నీరుగార్చేశారు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఫోన్ ట్యాపింగ్ కేసును తెలంగాణ ప్రభుత్వం నీరుగార్చిందని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై బీజేపీపై ఎదురుదాడి చేస్తున్నాయని బీజేపీ సీనియర్ నేత బండి సంజయ్ ఆరోపించారు. గతంలో కేసీఆర్ మాదిరిగానే ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే పంథాను కొనసాగిస్తున్నారన్నారు. అతిపెద్ద ఉదాహరణ ఫోన్ ట్యాపింగ్ కేసు అని స్పష్టం చేశారు. హైదరాబాద్ లోని బీజేపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు.

### ఓ మంత్రితో చీకటి ఒప్పందం

వ్యవస్థను భ్రష్టు పట్టించిన, వ్యక్తిగత స్వేచ్ఛపై దాడి చేసిన ఫోన్ ట్యాపింగ్ కేసును నీరుగార్చేందుకు యత్నిస్తున్నారని గతంలో డ్రగ్స్, మియాపూర్ భూములు, టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు మాదిరిగానే ఫోన్ ట్యాపింగ్ కేసును మూసివేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ తతంగమంతా సిరిసిల్ల కేంద్రంగా జరిగింది. ఇవన్నీ బయటకు రావడంతో కేసీఆర్ కుటుంబం కరీంనగర్ లోని ఓ మంత్రితో చీకటి ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబమిచ్చే సలహా సూచనలకు అనుగుణంగా సదరు మంత్రి పని చేస్తున్నారని కేసీఆర్ ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ చేశామని నిందితుడు రాధాకిషన్ రావు పోలీసుల విచారణలో వెల్లడించారని గుర్తు చేసారు.

### కేసీఆర్ చెబితేనే చేశానని రాధాకిషన్ రావు కన్ఫెషన్ స్టేట్ మెంట్

రాధాకిషన్ రావు ఇచ్చిన స్టేట్ మెంట్ కన్ఫెష సర్టిఫైడ్ కాపీని బండి సంజయ్ మీడియాకు ప్రదర్శించారు. ఫోన్ ట్యాపింగ్ లో తాను, ఇప్పటి సీఎం రేవంత్ రెడ్డి ప్రధాన బాధితులమని ఆయన గుర్తు చేశారు. ప్రజా సమస్యలపై పోరాడింది, ఫాంహౌజ్ నుండి ధర్నా చౌక్ కు కేసీఆర్ గుంజుకొచ్చేలా చేశాననే కోపంతో నన్ను టార్గెట్ చేశారన్నారు. ఒక అధికారి నా వద్దకు వచ్చి నాతోపాటు మా కుటుంబ సభ్యుల, సిబ్బంది ఫోన్లను ట్యాపింగ్ చేశారని చెప్పారని నేను వాడే సిమ్ కార్డును డూప్ సిమ్ తీసుకుని నా ఫోన్లన్నీ ట్యాప్ చేశారన్నారు. మా ఇంటి వద్దనున్న పెట్రోల్ బంక్ సమీపంలో, టెంపుల్ సమీపంలో వాహనాలను ఉంచి ఫోన్ ట్యాప్ చేశారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు నుండే రాధాకిషన్ రావు, ప్రభాకర్ రావు కరీంనగర్ లో మకాం వేసి మా ఫోన్లు ట్యాప్ చేశారన్నారు.

### ప్రతిమ హెూటల్‌లో రాధాకిషన్ రావు మకాం

రాధాకిషన్ రావు ప్రతిమ హెూటల్ లోని 314 రూంలో ఉంటూ తన ఫోన్ తో పాటు పెద్దపల్లి, రామగుండం కాంగ్రెస్ అభ్యర్థుల ఫోన్లను ట్యాప్ చేయడంతో వాళ్లు పైసలు పట్టుకున్నారని గుర్తు చేశారు. ఇదంతా కేసీఆర్ తో జిల్లా మంత్రి కుమ్మక్కై సాగించిన కుట్ర ఇదన్నారు. ఫోన్ ట్యాపింగ్ అసలు నిందితుడు, ప్రభాకర్ రావు వియ్యంకుడి ద్వారా ఈ తతంగమంతా నడిపారన్నారు. అసలు కథ ఏందంటే ప్రభాకర్ రావు వియ్యంకుడు అశోక్ రావు ద్వారానే పార్లమెంట్ ఎన్నికల్లో ఆర్థిక లావాదేవీలు నడిపిస్తున్నారని స్పష్టం చేసారు. కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ కు టిక్కెట్ రావడానికి ప్రధాన కారకుడు ప్రభాకర్ రాన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ కు కాంగ్రెస్ కు సంబంధం లేదు, ఆయన కార్యకర్త కానేకాదు ఏనాడు ఉద్యమాల్లో పాల్గొనలేదు అసెంబ్లీ ఎన్నికల నుండే రాజేందర్ రావును ప్రభాకర్ రావు తెర ముందుకు తీసుకొచ్చారన్నారు.

### డబ్బులు ఇచ్చినందుకే టిక్కెట్

కోట్ల రూపాయలు రాజేందర్ రావు ద్వారా అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులకు డబ్బులు ఇప్పించారని బండి సంజయ్ రోపించారు. రాష్ట్ర వ్యవహారాలు చూసే కాంగ్రెస్ నేతలకు కూడా కోట్ల రూపాయలు ముట్టజెప్పించారని కరీంనగర్ పార్లమెంట్ టిక్కెట్ వేరొకరు ఆశిస్తున్నప్పటికీ ఆయనకు సీఎంకు పూర్తి మద్దతు ఇచ్చినప్పటికీ ఈ తతంగం నడపడంవల్లే ఆయనకు టిక్కెట్ రాలేదన్నారు. కాంగ్రెస్ నాయకత్వానికి ఈ విషయం తెలియదా? డబ్బులు ముట్టజెప్పారనే దీనిపై స్పందించడం లేదా? చెప్పాలన్నారు. కేసీఆర్ ఆదేశం మేరకు ఫోన్ ట్యాపింగ్ చేశామని రాధాకిషన్ రావు స్టేట్ మెంట్ ఇచ్చిన తరువాత కూడా ఇప్పటి వరకు కేసీఆర్ పై చర్యలెందుకు తీసుకోలేదో చెప్పాలన్నారు.

# తప్పని నిరూపిస్తే జైలుకు వెళ్తా

ఈ వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డి పోస్ట్ చేసిన డాక్యుమెంట్ ఫేక్ అని కేటీఆర్ ఆరోపించారు. సీఎం స్థాయి వ్యక్తి ఫోర్జ్ డాక్యుమెంట్ షేర్ చేయటంపై విద్యార్థుల నుంచి వందల మెస్సేజులు వచ్చాయని తెలిపారు. ఓయూ విద్యార్థులు గ్రూప్‌లో గతేడాది ఇదే సమయంలో విడుదలైన ఒరిజినల్ నోటీసును అందుకు సంబంధించిన గ్రూప్ వాట్సప్ చాట్‌ను ప్రదర్శించారు కేటీఆర్. ఒరిజినల్ డాక్యుమెంట్‌లో నీటి కొరత, విద్యుత్ కొరత ఏం లేదని చెప్పుకొచ్చారు. తాను ప్రదర్శించిన వాట్సప్ చాట్ కానీ తాను చెప్పింది కానీ తప్పని నిరూపిస్తే చంచల్ గూడ జైలుకు పోవడానికి సిద్ధమని కేటీఆర్ సవాల్ విసిరారు. ఒకవేళ తాను చెప్పిన విషయాలు నిజమైతే అదే చంచల్ గూడ జైలుకు ముఖ్యమంత్రి వెళ్లేందుకు సిద్ధమా అంటూ కేటీఆర్ ప్రశ్నించారు.ఇదిలా ఉంటే బీఆర్ఎస్ అధినేత, కేసీఆర్ గారి బస్సు యాత్ర ప్రారంభంతో కాంగ్రెస్, బీజేపీ నేతల గుండెల్లో దడ పుట్టిందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కేసీఆర్ బస్సు యాత్రకు వస్తున్న ప్రజా స్పందనను చూసి ఆ రెండు పార్టీలు ఓర్వలేకపోతున్నాయని కేటీఆర్ మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన పరుష పదజాలం మీద ఎన్నికల సంఘానికి 8 ఫిర్యాదులు ఇచ్చామని కానీ ఎలాంటి చర్యలు లేవన్నారు. "కేసీఆర్‌ను ఉరితీస్తాం, లాగుల తొండలు వదులుతాం, ముడ్డి మీద డ్రాయర్ కూడా ఉండదు, కేసీఆర్ తల నరకండి, కేసీఆర్ తల తెగ్గోయండి" అని రేవంత్ రెడ్డి మాట్లాడినట్టు కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మాటలు ఎన్నికల సంఘానికి నీతిసూక్తులు, సుభాషితాల్లాగా వినబడుతున్నట్లుందన్నారు. ఈ మాటలు ఈసీకి వినిపించవని అదే కేసీఆర్ నేతన్నలు, రైతుల పక్షాన గట్టిగా ఒక్క మాట మాట్లాడితే.. 48 గంటల నిషేధం విధించారని కేటీఆర్ మండిపడ్డారు. బడా భాయ్, చోటా భాయ్ కనుసన్నల్లో కేంద్ర ఎన్నికల సంఘం పని చేయకపోతే తామిచ్చిన 27 ఫిర్యాదులపై స్పందించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రేవంత్ మీద 8, మరో 19 ఫిర్యాదులు మిగతా పార్టీ నాయకులు, వారి వైఖరి మీద ఈసీకి ఫిర్యాదు చేశామన్నారు. ఒక్కటంటే ఒక్కదాని మీద కూడా చర్య లేదన్నారు. కొండా సురేఖకు మందలింపు తప్ప ఒక్కటంటే ఒక్క చర్య లేదని వారి ప్రచారాన్ని నిషేధించలేదన్నారు. కేసీఆర్ బస్సు యాత్ర ప్రారంభించగానే కాంగ్రెస్‌కు, బీజేపీకి దడ పుట్టిందన్నారు కేటీఆర్.

# రావాడలో వైస్సార్సీపీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైస్ ఎంపీపీ బంధం




**పరవాడ** రావాడ పంచాయితి శివారు సోము నాయుడుపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో వైస్ ఎంపీపీ బందం నాగేశ్వరరావు పాలొగొన్నారు ఈ సందర్బంగా వైకాపా నాయుకులు మాట్లాడుతూ మే 13 న జరిగే ఎన్నికల్లలో వైస్సార్సీపీ ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థిలకు ఓటు వేసి గెలిపించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు కోనరామారావు, జెసియస్ కన్వీనరు వెన్నల సన్యాసిరావు, ఎక్స ఎంపీటీసీ కావలి రాజు ,జిల్లా గ్రామ కమిటీ అధ్యక్షుడు కావలివాసు జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి పల్లా గోవింద్,సచివాలయ కన్వీనరు మరిశా రామారావు,వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ ఐ౦ రాజు,సీనియర్ పార్టీ నాయకులు సారిపల్లి మహాలక్ష్మి నాయుడు,కోర్ని రామకృష్ణ,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# హరిహరవీరమల్లు టీజర్ విడుదల

## క్రిష్ స్థానంలో జ్యోతికృష్ణ డైరెక్షన్

పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న చిత్రం 'హరిహర వీరమల్లు' తొలిసారి నటిస్తున్న పాన్ ఇండియా పీరియాడిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఈ చిత్రం మొదలైంది. మెగా సూర్య ప్రొడక్షన్స్‌పై ఏఎమ్ రత్నం నిర్మాతగా ఈ చిత్రం ఇప్పటికే 50 శాతం చిత్రీకరణ పూర్తి చేసుకుంది. సినిమా ప్రారంభమై దాదాపు మూడేళ్లు కావొస్తున్నా... ఇంకా ఓ కొలిక్కి రాలేదు. కారణం పవన్ జనసేన పార్టీ పనుల్లో నిమగ్నం కావడం, ప్రచారంలో బిజీ కావడం. దర్శకుడు క్రిష్ మాత్రం మూడేళ్ల ఇదే ప్రాజెక్ట్ మీద ఉన్నారు. ఇంకా లేట్ అవుతున్న నేపథ్యంలో ఆ గ్యాప్‌లో క్రిష్ అనుష్కాశెట్టితో ఓ సినిమా మొదలుపెట్టారు. తాజాగా గురువారం 'ధర్మం కోసం యుద్ధం - 2024' అనే ట్యాగ్‌లైన్‌తో 'హరిహర వీరమల్లు' చిత్రం అప్‌డేట్ ఇస్తూ పవర్‌ఫుల్ టీజర్‌ను విడుదల చేశారు. తాజా పోస్టర్‌లో చిన్న మార్పు కనిపించింది. దర్శకుడు క్రిష్ జాగర్లమూడి పక్కన మరో దర్శకుడి పేరు వచ్చి చేరింది. ఎ.ఎం రత్నం తనయుడు జ్యోతి కృష్ణ పేరు దర్శకత్వ విభాగంలో చేరింది. దీనిపై నిర్మాణ సంస్థ క్లారిటీ కూడా ఇచ్చింది. 'ఎనక్కు 20 ఉనక్కు 18', 'నీ మనసు నాకు తెలుసు', 'ఆక్సిజన్' వంటి చిత్రాలను తెరకెక్కించిన జ్యోతికృష్ణ పలు చిత్రాలకు రచయితగా కూడా పనిచేశారు. 'ఆ అనుభవంతో ఆయన 'హరిహర వీరమల్లు' చిత్రం మిగతా షూటింగ్‌ను, నిర్మాణానంతర కార్యక్రమాలను క్రిష్ పర్యవేక్షణలో పూర్తి చేస్తారని పేర్కొన్నారు. అంతే కాదు ఈ ఏడాది చివర్లో సినిమాను విడుదల చేస్తామని కూడా ప్రకటించారు. క్రిష్ మరో సినిమాతో బిజీగా ఉండటం వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. క్రిష్ పర్యవేక్షణలో జ్యోతికృష్ణ మిగతా భాగాన్ని ఏ విధంగా తెరకెక్కిస్తాడనే చర్చ మొదలైంది ఇప్పుడు. నిధీ అగర్వాల్ కథానాయికగా, బాబీ దేవోల్ ప్రతినాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తున్నారు.




# రాజమౌళి- మహేశ్ బాబు కాంబినేషన్

## సినిమాను 15 ఏళ్ల క్రితమే ఫిక్స్ చేశాం





నిర్మాత కె.ఎల్ నారాయణ రాజమౌళిదర్శకత్వంలో మహేష్‌బాబు హీరోగా 'ఎస్ఎస్ఎంబీ 29 చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'హలో బ్రదర్', 'ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు', 'సంతోషం' వంటి హిట్ చిత్రాలను నిర్మించిన ఆయన సుదీర్ఘ విరామం తర్వాత ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గతంలో ఓ సందర్భంలో మహేష్, రాజమౌళి కలయికలో భారీ బ్జడెట్ చిత్రం చేయబోతున్నాం అని వెల్లడించారు కానీ అంతకుమించి ఆ సినిమా గురించి ఎక్కడా నోరు మెదపలేదు. తాజాగా ఆయన ఓ వేదికపై రాజమౌళికి కృతజ్ఞతలు తెలిపారు. తనకిచ్చిన మాట నిలబెట్టుకున్నారని నిర్మాత కె.ఎల్. నారాయణ అన్నారు. ఎస్-ఎస్ఎంబీ 29 చిత్రాన్ని వాళ్లే స్వయంగా ప్రకటించి, పనిపై ఉన్న నిబద్ధతను చాటారని కొనియాడారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన ఉద్దేశపూర్వకంగా నిర్మాతగా విరామం తీసుకోలేదన్నారు. రాజమౌళి- మహేశ్ బాబు కాంబినేషన్ సినిమాను 15 ఏళ్ల క్రితమే ఫిక్స్ చేశాం. ఇప్పుడు వాళ్లిద్దరి క్రేజ్ మరో స్థాయిలో ఉంది. అయినా ఇచ్చిన మాటకు కట్టుబడి నాకు సినిమా చేస్తున్నారు. నేను చెప్పకపోయినా 'దుర్గా ఆర్ట్స్ బ్యానర్'లో మూవీ తీయనున్నట్లు వాళ్లే ప్రకటించారు. అందుకు వాళ్లకి కృతజ్ఞుడిని. రాజమౌళికి హాలీవుడ్ నుంచీ ఆఫర్లు వచ్చాయి. వాటిని కాదనుకుని నా కోసం సినిమా చేస్తున్నారు. రెండు నెలల నుంచి ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. నిర్మాతలు కథా చర్చల్లో పాల్గొనరు అనే మాట ఇండస్ట్రీలో ఎక్కువ వినిపిస్తుంటుంది. అది అందరి విషయంలో నిజం కాదు. రాజమౌళి ప్రతి విషయాన్ని నిర్మాతలతో పంచుకుంటారు. పేపర్ వర్క్ చేస్తున్నప్పుడే క్లారిటీ ఉండడం మంచిదనే ఉద్దేశంతో ఏమైనా సందేహం ఉంటే చెప్పమని అడుగుతారు. చిన్న పాయింట్‌నీ కూడా ఆయన ఎంత క్షుణ్ణంగా పరిశీలిస్తారో దగ్గర ఉండి గమనించా. పాత్రకు తగ్గట్టు మహేశ్ తనని తాను మలుచు కుంటున్నారు. ఆగస్టు లేదా సెప్టెంబరులో చిత్రీకరణ ప్రారంభమవుతుంది. ఆస్కార్ విన్నింగ్ చిత్రం 'ఆర్ఆర్ఆర్' తర్వాత వస్తున్న చిత్రం కాబట్టి ఆ అంచనాలను దృష్టిలో పెట్టుకునే ప్రణాళిక చేసుకున్నాం. స్టోరీ బాగుంది. బ్జడెట్‌ని ఇంకా డిసైడ్ చేయలేదు. ప్రొడక్టుకు ఎంత అవసరమో అంత ఖర్చు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాం అని అన్నారు.

## నేడు విడుదలవుతున్న ఆ ఒక్కటీ అడక్కు



అల్లరి నరేశ్ హీరోగా మల్లి అంకం తెరకెక్కించిన చిత్రం 'ఆ ఒక్కటీ అడక్కు' ఫరియా అబ్దుల్లా కథానాయిక. వెన్నెల కిశోర్, వైవా హర్ష తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా మే 3న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడివి శేష్ అతిథిగా హాజరయ్యారు. 'డైరెక్టర్‌గా మల్లికి ఇది తొలి సినిమా. నేను ఇప్పటివరకు 32మంది దర్శకులతో వర్క్ చేశాను. వాళ్లందరూ రిలీజ్‌కు ముందు ఒత్తిడి గురయ్యేవారు. కానీ, మల్లి మాత్రం నవ్వుతూ ఉన్నారు. అలా ఉండడం చాలా గ్రేట్. నిర్మాత ఖర్చు విషయంలో ఎక్కడా రాజీ పడలేదు. ఫరియా అబ్దుల్లాతో కలిసి పనిచేయడం చాలా ఆనందంగా ఉంది. ఆమె ఉన్నత స్థానాలకు వెళ్లాలి. 'ఆ ఒక్కటీ అడక్కు' సినిమా అందరినీ నవ్విస్తుంది. పెళ్లికాని వాళ్లు, సంబంధాలు వెతుకుతున్న వాళ్లు అందరూ ఈ చిత్రం చూడాలి. పెళ్లి పేరుతో జరుగుతోన్న మోసాలను ఇందులో చూపించాం. మీ అందరూ కూడా తెలుసుకోవాలి. మే3 థియేటర్‌కు వచ్చి సినిమా చూసి ఎంజాయ్ చేయండి' అని అల్లరి నరేశ్ కోరారు. అడివి శేష్ మాట్లాడుతూ..'నరేశ్ నాకు మంచి ఫ్రెండ్. నా మొదటి సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌కు ఆయనే గెస్ట్‌గా వచ్చారు. నరేశ్ అంటే నాకు ఇంట్లో వాళ్లతో సమానం. ఫరియా అబ్దుల్లా మంచి అమ్మాయి. ఈ చిత్రబృందంలో చాలామంది నా కెరీర్ ప్రారంభంలో సపోర్ట్ చేశారు. అందుకే ఈ సినిమా నాకూ ప్రత్యేకమైనది. ఈ చిత్రం ప్రేక్షకాదరణ సాధించాలని కోరుకుంటున్నా' అన్నారు.

# టిల్లూ క్యూబ్‌లో పూజా హెగ్డే




అగ్ర కథానాయిక పూజాహెగ్డేకు గత కొంతకాలంగా అదృష్టం కలిసి రావడం లేదు. వరుస పరాజయాలతో ఈ భామ కెరీర్ సాగుతున్నది. ప్రస్తుతం సినిమాలకు కాస్త బ్రేక్‌నిచ్చి కుటుంబ సభ్యులతో విరామ సమయాల్ని గడుపుతున్నది. తాజా సమాచారం ప్రకారం తెలుగు ఇండస్ట్రీ నుంచి ఈ అమ్మడు ఓ గుడ్‌న్యూస్‌ను అందుకున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే..టిల్లు, టిల్లు స్వేర్ చిత్రాలు యువతరంలో మంచి ఆదరణ దక్కించుకున్నాయి. టిల్లు పాత్రలో హీరో సిద్ధు జొన్నలగడ్డ తనదైన మేనరిజమ్స్, హైదరాబాదీ కామెడీతో ఆకట్టుకున్నారు. ఈ రెండు చిత్రాలకు కొనసాగింపుగా 'టిల్లు క్యూబ్' తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా స్క్రిప్ట్‌ను సిద్ధం చేసే పనిలో ఉన్నారు హీరో సిద్ధు జొన్నలగడ్డ. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో కథానాయికగా పూజాహెగ్డేను ఎంపిక చేసినట్లు తెలిసింది. డీజే టిల్లు, టిల్లు స్వేర్ చిత్రాల్లో కథానాయిక పాత్రలకు చాలా ప్రాధాన్యత ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మూడో భాగంలో పూజహెగ్డేను కథానాయికగా తీసుకోబోతున్నారని వార్తలొస్తున్నాయి. అయితే ఈ వార్తలో నిజమెంతో తెలియాలంటే చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే.

# ఈ యేడు బడా సినిమాల సందడి


## - లైన్‌లో కల్కి, పుష్ప, దేవర,గేమ్ ఛేంజర్‌లు



ఈ సంవత్సరం నాలుగు పెద్ద సినిమాలు విడుదల కానున్నాయి. అవి ఒక్క తెలుగులోనే కాకుండా మిగతా భాషల్లో కూడా విడుదలవుతున్నాయి. ఈ నాలుగు సినిమాల్లో రెండు సినిమాలు విడుదల తేదీలు, ప్రచారాలు అప్పుడే మొదలు పెట్టేసారు. ఇంకో రెండు సినిమాలు ఇంకా చిత్రీకరణ దశలోనే వున్నాయి, కానీ ఆ రెండు సినిమాలు కూడా ఈ సంవత్సరమే విడుదలవుతున్నాయి. ఈ నాలుగు సినిమాలకి పెట్టిన బ్జడెట్ వీటిపై వచ్చే వ్యాపారాలు సుమారు రూ. రెండువేల కోట్లకి పైగా ఉంటుందని ట్రేడ్ విశ్లేషకుల అభిప్రాయం. ఇంతకీ ఈ నాలుగు సినిమాలు ఏవంటే, ముందుగా జూన్ 27 న విడుదలవుతున్న 'కల్కి 2898 ఏడి'. ఇందులో ప్రభాస్ కథానాయకుడు కాగా, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొణె, దిశా పటాని, ఇంకా చాలామంది నటీనటులు వున్నారు. ఇది ఒక సైన్స్ ఫిక్షన్ కథ అని చెపుతున్నారు. నాగ్ అశ్విన్ దర్శకుడు కాగా, అశ్విని దత్ నిర్మాత. ఈ సినిమాకి సుమారు రూ. 600 కోట్లు బడ్జెట్ అయిందని వార్తలు వస్తున్నాయి. ఇక రెండో సినిమా 'పుష్ప 2: ది రూల్'. ఇది ఆగస్టు 15న విడుదలవుతోంది. అల్లు అర్జున్, రష్మిక మందన్న జంటగా నటిస్తున్న ఈ సినిమాకి సుకుమార్ దర్శకుడు. ఇది 'పుష్ప: ది రైజ్' అనే సినిమాకి సీక్వెల్ గా అంటే రెండో భాగంగా వస్తోంది. ఈ సినిమాపై భారీ అంచనాలు వున్నాయి. ఈ సినిమా ఓటిటి హక్కులు నెట్ ఫ్లిక్స్ ఇప్పటికే రూ.275 కోట్లకి తీసుకుందని వార్తలు వచ్చాయి. అలాగే ఈ సినిమా హిందీ హక్కులు అనిల్ తడాని రూ. 200 కోట్లకు తీసుకున్నారని ఇంకో వార్త కూడా వచ్చింది. ఈ సినిమా మొదటి భాగం హిందీలో సుమారు రూ.125 కోట్ల వ్యాపారం చేసింది కాబట్టి, ఇప్పుడు రెండో భాగం అంతకన్నా ఎక్కువ చేస్తుందని నమ్ముతున్నారు. మూడో సినిమా జూనియర్ ఎన్టీఆర్ నటిస్తున్న 'దేవర' సినిమా. బాలీవుడ్ నటి, శ్రీదేవి బోనీ కపూర్ ల కుమార్తె జాన్వీ కపూర్ ఇందులో కథానాయిక. కొరటాల శివ దర్శకుడు. ఈ సినిమా రెండు భాగాలుగా వస్తోంది, ఇందులో మొదటి భాగం ముందుగా అనుకున్న తేదీ ప్రకారం అయితే ఈపాటికి విడుదలైపోవాలి, కానీ కొన్ని అనివార్య కారణాల వలన ఈ సినిమా విడుదల దసరా పండగ సందర్భంగా అక్టోబర్ 10 కి వాయిదా వేశారు. ఆర్ఆర్ఆర్' సినిమా తరువాత ఎన్టీఆర్ చేస్తున్న పాన్ ఇండియా సినిమా ఇదే. బాలీవుడ్ నటుడు సైఫ్ అలీ ఖాన్ ఇందులో ప్రతినాయకుడి పాత్ర పోహిస్తున్నారు. ఈ సినిమా విడుదలకి ఇంకా చాలా సమయం వున్నా, ఇది ఎన్టీఆర్ కి ఒక ప్రతిష్టాత్మక చిత్రంగా వుండబోతోంది. తెలుగులో కాకుండా పాన్ ఇండియా లెవెల్లో అతని స్టామినా ఏంటో ఈ సినిమా ద్వారా నిరూపితం అవుతుంది కాబట్టి, ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. ఇక నాలుగో సినిమా రామ్ చరణ్, దర్శకుడు శంకర్ ల కలయికలో వస్తున్న 'గేమ్ చేంజర్'. ఈ సినిమా విడుదల తేదీ ఇంకా ప్రకటించలేదు, కానీ ఈ సంవత్సరమే విడుదలవుతుందని మాత్రం




అంటున్నారు. ఈ సినిమా చిత్రీకరణ మొదలుపెట్టి రెండు సంవత్సరాలకి పైగా అవుతున్నా ఇంకా జరుగుతూనే వుంది. ఈ సినిమాలో కియారా అద్వానీ కథానాయిక, కాగా ఈ సినిమాలో అంజలి, జయరాం, ఎస్.జె.సూర్య, శ్రీకాంత్, సముద్రఖని, నవీన్ చంద్ర, సునీల్ ఇలా చాలామంది నటీనటులు వున్నారు. శంకర్ ఈ సినిమాతోపాటుగా కమల్ హాసన్ ప్రధాన పాత్ర పోషిస్తున్న 'భారతీయుడు 2' సినిమాకూడా చిత్రీకరణ చెయ్యాల్సి రావటంవలన ఈ సినిమా చిత్రీకరణలో జాప్యం జరిగింది అని అంటున్నారు. ఈ సినిమాకి నిర్మాత దిల్ రాజు, అతని నిర్మాణంలో చిత్రీకరణ కోసం చాలా ఎక్కువ సమయం తీసుకున్న సినిమా ఈ 'గేమ్ చేంజర్' మాత్రమే అని అంటున్నారు. ఈ సినిమా బ్జడెట్ సుమారు రూ.300 కోట్లు ఉండొచ్చు అని అంచనా వేస్తున్నారు. ఈ సినిమా వ్యాపారం ఇంకా ముగియలేదని, ఈ సినిమా విడుదల తేదీ ఖరారైతే అప్పుడు వ్యాపారలావాదేవీలు పూర్తవచ్చు అని అంటున్నారు. ఈ నాలుగు పెద్ద సినిమాలు ఈ సంవత్సరమే విడుదలవుతున్నాయి, ఈ సినిమాలపై వేలకోట్ల రూపాయల వ్యాపారం జరగబోతోంది. అలాగే పరిశ్రమ మనుగడ కూడా ఈ నాలుగు సినిమాలపై వుంది.



# ఇక నోట్లు, నాణేలు కనిపించవా.?

## - క్యాష్‌లెస్ సొసైటీ సాధ్యమయ్యేనా.? వచ్చే లాభనష్టాలేంటీ.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎక్కడికైనా లాంగ్ ట్రిప్‌కి వెళ్లాలంటే సూట్‌కేసు నిండా బట్టలతోపాటు కావాల్సినంత డబ్బు బ్యాంకు పుస్తకాలు తీసుకెళ్లాల్సిన అవసరం ఇప్పుడు దాదాపుగా ఎవ్వరికీ లేదు. ఫోన్ చేతిలో ఉంటే చాలు, ప్రపంచ దేశాలు చుట్టి రాగల ధైర్యం ప్రస్తుత సమాజంలో అందరికీ ఉంది. నగదు రహిత లావాదేవీలు రాజ్యమేలుతున్న కాలంలో బతుకుతున్నాం. డబ్బును క్యారీ చేసి చాలా రోజులైపోయింది అని చెప్పడం ప్రస్తుతం పరిపాటిగా మారింది. ఎవరైనా డబ్బులడిగితే ఇప్పుడెవరండీ డబ్బులు జేబులో పెట్టుకు తిరిగేది అంటున్నారు. ఈ పరిస్థితుల్లో వందశాతం నగదు రహిత సమాజం సాధ్యమా అనే ప్రశ్నలు సర్వత్రా తలెత్తుతున్నాయి.



### - నగదు రహిత లావాదేవీలంటే..

ఆర్థిక లావాదేవీల్లో నోట్లు, చిల్లర నాణాలు వంటి నగదును ఏమాత్రం ఉపయోగించక పోవడాన్ని నగదురహిత లావాదేవీలంటారు. పే పాల్, యాపిల్ పే, ఫోన్ పే, గూగుల్ పే వంటి ఆన్ లైన్ మొబైల్ పేమెంట్ సర్వీసులు, క్రెడిట్, డెబిట్ కార్డులు, ఎలక్ట్రానిక్ మనీ ట్రాన్స్ఫర్, క్రిప్టో కరెన్సీ వంటివి ప్రత్యామ్నాయంగా నగదు బదిలీకి వాడుతున్నారు. జనాలు, బ్యాంకులు, వ్యాపార సంస్థలు ఎక్కడ చూసినా ప్రస్తుతం ఇదే ట్రెండ్ నడుస్తోంది.

### - నగదు రహిత సమాజం..

డిజిటల్ పేమెంట్లు తప్ప నేరుగా డబ్బులు చేత్తో మార్పు చేసుకోవడం పూర్తిగా నిషేధించగలిగితేనే నగదు రహిత సమాజం సాధ్యమవుతుంది. నగదు రహిత సమాజం వంద శాతం వెంటనే సాధ్యం కాకపోయినా ఆ దిశగా ప్రయత్నాలు అయితే ప్రపంచ దేశాలన్నింటిలోనూ సాగుతున్నాయనే చెప్పాలి. బ్యాంకులు, వ్యాపార సంస్థలు, మేధావులు, ప్రజలు డిజిటల్ పేమెంట్ల వైపే మొగ్గు చూపుతున్నారు. లాభదాయకంగా ఉండటంతో ప్రభుత్వాలు సైతం వీటినే ప్రోత్సహిస్తున్నాయి.

### - స్వీడన్ ముందంజలో..

నగదు రహిత లావాదేవీలని అంచనా వేయడానికి చాలా ప్రమాణాలున్నాయి. వాటి ఆధారంగా స్వీడన్ ఈ విషయంలో ముందంజలో ఉందని నిపుణులంటున్నారు. దాదాపు 15 శాతానికి మినహా ఇక్కడ అంతా నగదు రహిత లావాదేవీలే జరుగుతున్నాయి. దేశం లో చెల్లుబాటులో ఉన్న నగదు మొత్తం విలువ జీడీపిలో ఒక్క శాతం మాత్రమేనట. ఇక్కడి హెూటళ్లలో, రెస్టారెంట్లలో, ఇతర అన్ని వ్యాపార సముదాయాల్లో క్యాష్ అంగీకరించబోమని బోర్డు పెట్టి నిరాకరించే వెసులుబాటు ఉంది. దేశంలో సగానికి పైగా బ్యాంకుల్లో అసలు క్యాషే ఉండదు.

### - ఏంటి లాభం..?

క్యాష్ లావాదేవీలతో పోలిస్తే.. నగదు రహిత లావాదేవీలే సౌలభ్యంగా ఉంటాయని, వాటితో ఆర్థిక నేరాలు తగ్గించేందుకు సైతం అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు, వాటిని ఇష్టపడే వారు చెబుతారు. ఆర్థిక వ్యవస్థల డిజిటలైజేషన్‌తో తమ దైనందిని వ్యాపార లావాదేవీలన్నీ మొబైల్ ద్వారా చేసే అలవాటు వినియోగదారుల్లోనూ పెరుగుతోంది. దీంతో సమయం ఆదా అవతోంది. కొన్ని బ్యాంకులు కావాలనే క్యాష్ ట్రాన్సక్షన్స్ అసౌకర్యమైనావిగా తమ కస్టమర్లకి చూపిస్తున్నాయి. డిజిటల్ లావాదేవీల వల్ల నిర్వహణ వ్యయం తగ్గుతుండటంతో బ్యాంకులు వీటిపైనే మొగ్గు చూపుతున్నాయి. ఈ క్రమంలోనే కొన్ని బ్యాంకుల బ్రాంచెస్ మూసేయడం, ఏటీఎమ్ లను ఎత్తేయడం వంటివి కొన్ని దేశాల్లో చేస్తున్నాయి. వీటి ట్రెండ్ ఇప్పట్లో ఆగదని, త్వరలోనే పూర్తి స్థాయిలో నగదు రహిత లావాదేవీలు ప్రపంచమంతటా అమలవుతాయని నిపుణులంటున్నారు.

### - కరోనా పుణ్యమా అని..

ప్రపంచ వ్యాప్తంగా 2020 లో వచ్చి ప్రాణాంతకంగా పరిణమించిన కరోనా మహమ్మారి సైతం నగదు రహిత లావాదేవీలు పెరగడానికి దోహదపడింది. అప్పట్లో అందరూ ఒకరినొకరు ముట్టుకోవడానికి సైతం సంశయించిన నేపథ్యంలో స్పర్శ రహిత, నగదు రహిత లావాదేవీలకోసం చాలా మంది డిజిటల్ పేమెంట్లపైనే ఆధారపడ్డారు. అప్పటి వరకూ వీటిపై అవగాహన లేని వారు సైతం నిర్బంధ పరిస్థితుల్లో వీటికి అలవాటు పడిన పరిస్థితులున్నాయి.

### - ఇబ్బందులు..

నగదు రహిత లావాదేవీలతో చాలా ఉపయోగాలున్నప్పటికీ వీటిని వంద శాతం అమలు చేస్తే కొన్ని ఇబ్బందులు తలెత్తే అవకాశమూ ఉంది.

- బ్యాంకు ఖాతా లేని చాలా మందికి దీని వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. సాధారణంగా పేదవాళ్లు, నిరక్షరాస్యులు ఇలాంటి ఇబ్బందుల బారిన పడే అవకాశం ఉంది. చాలా మందికి బ్యాంకు ఖతాలు లేకుండా ఉండే అవకాశం ఉంది. కొందరికి అసలు ఖాతాలు తెరుచుకునేందుకూ వీలుండక పోవచ్చు. డిజిటల్ ల్షావాదేవీలు నిర్బంధం చేసి.. నగదును పూర్తి స్థాయిలో నిషేధిస్తే వారి మనుగడే ప్రశ్నార్థకమవుతుంది.
- నగదు రహిత లావాదేవీలే వంద శాతం అమలైతే వ్యక్తిగత గోప్యతకువిఘాతం కలిగే పరిస్థితులు తలెత్తే అవకాశముంది. కొన్ని కొనుగోళ్లు బయటకి చెప్పుకోలేనివి అయ్యి ఉండొచ్చు. వాటిని క్యాష్‌తో కొనడానికే చాలా మంది ఇష్టపడతారు.
- సాంకేతిక లోపాల కారణంగా కొన్ని సార్లు చేయాల్సిన పనులు ఆగిపోతాయి. ఇప్పటికే చాలా యూపీఐ పేమెంట్ల విషయంలో మనం ఈ సమస్యను ఎదుర్కొంటున్నాం. ప్రత్యామ్నాయంగా క్యాష్ ఉంది కాబట్టి సరిపోతుంది. అలాంటి పరిస్థితి లేకపోతే చాలా లావాదేవీలు వాయిదా వేసుకోవాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. పేమెంట్లకు హ్యాకింగ్ ముప్పు కూడా పొంచి ఉంది.
- తీవ్ర ఆర్థిక సంక్షోభంతో బ్యాంకులు విలీనం అయ్యే అవకాశం ఉన్నపుడు బ్యాంకుల నుంచి తమ డబ్బు నగదు రూపంలో తీసుకుని భద్ర పరుచుకునే వెసులుబాటు నగదును పూర్తిగా ఎత్తేస్తే వినియోగదారుడు కోల్పోతాడు. అలాగే బ్యాంకుల అప్పులకి డిపాజిటర్లు సైతం బాధ్యులయ్యే పరిస్థితి నుంచి తప్పించుకునే వీలు కూడా ఉండదు. అమెరికాలో 2.50 లక్షల డాలర్ల వరకూ మాత్రమే డిపాజిటర్ల డబ్బు ఇలాంటి పరిస్థితుల్లో బ్యాంకులు సురక్షితంగా ఉంచుతాయి. మిగతా సొమ్ము వాడుకునే వెసులుబాటు ఉంది. బ్యాంకులు వడ్డీ రేట్లను అడ్డదిడ్డంగా మార్చేసినా డిపాజిటర్లకు తమ సొమ్మును వెనక్కి తీసుకునే వెసులు బాటు కూడా ఉండదు. పైగా బ్యాంకులు తమ ఇష్టానుసారం డిపాజిటర్లపై చార్జీలు బాదే అవకాశం ఉంది.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన శివంత్ రెడ్డి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో మక్తల్ నియోజకవర్గానికి చెందిన జాతీయ వియోగదరుల హక్కుల కమిషన్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ కమిటీ చైర్మన్ శివంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్ గెలుపుకు తన వంతు పూర్తిస్థాయిలో కృషి చేస్తానని శివంత్ రెడ్డి తెలిపారు.

# తెలంగాణలో భానుడి భగభగలు

**- ఛత్తీస్‌ఘడ్ నుంచి ద్రోణి విస్తరణ**

**- 6న అక్కడక్కడా తేలికపాటి వర్షాలు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** ఎండలు మండుతున్న వేళ కొన్ని జిల్లాలకు వాతావరణ శాఖ కూల్ న్యూస్ అందించింది. ఈ నెల 6 నుంచి రాష్ట్రంలో పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది. ఈ నెల 6వ తేదీన కరీంనగర్, భూపాలపల్లి, మలుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, మహబూబాబాద్, హన్మకొండ, భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఏపీలోనూ భానుడి ఉగ్రరూపం చూపిస్తున్నాడు. దక్షిణ ఛత్తీస్ గఢ్ నుంచి దక్షిణ తమిళనాడు వరకూ తెలంగాణ, రాయలసీమ మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ద్రోణి విస్తరించి ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ క్రమంలో గురు, శుక్రవారాల్లో ఉత్తర కోస్తా, యానాం ప్రాంతాల్లో కొన్ని చోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పారు. దక్షిణ కోస్తాలో శనివారం ఒకటి రెండు చోట్ల ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. రాయలసీమలో శుక్రవారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని అన్నారు. మరోవైపు, తిరుపతిలో గురువారం వాతావరణ ఒక్కసారిగా చల్లబడింది. ఉదయం నుంచి వాతావరణం కొంచెం చల్లగా ఉండగా.. భారీ వర్షం పడింది. తిరుమల శ్రీవారి ఆలయం, నాలుగు మాడ వీధులు చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల్లో వర్షం కురిసింది. ఉక్కబోతతో అల్లాడిన ప్రజలు ఈ వర్షంతో కాస్త ఉపశమనం పొందారు. అటు, ఈదురుగాలులతో వర్షం కురుస్తున్నందున పంటలకు నష్టం కలుగుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇకపోతే తెలంగాణలో ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతున్నాయి. ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపిస్తుండడంతో జనం వణికిపోతున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో పలు జిల్లాలో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలు దాటాయి. బుధవారం అత్యధికంగా నల్గొండ జిల్లా గూడపూర్‌లో 46.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. రాబోయే రోజుల్లో 47 డిగ్రీల మార్క్‌ను దాటే అవకాశం ఉందని వాతావరణ విభాగం అధికారులు హెచ్చరిస్తున్నారు. గురువారం నుంచి శనివారం వరకు దీర్ఘకాల వడగాలులు కొనసాగుతాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. అలాగే, ఈ నెల 6 నుంచి రాష్ట్రంలో తేలికపాటి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. గురువారం జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో తీవ్రమైన వడగాలులు కొనసాగుతాయని హెచ్చరించింది. శుక్రవారం కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడ వడగాలులు వీస్తాయని చెప్పింది. ఈ నెల 6న రాష్ట్రం నుంచి పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. సోమవారం కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.

# పద్మారావు గౌడ్ గెలుపు తథ్యమా.?

## - బిజెపి, కాంగ్రెస్ కు ఓటమి తప్పేలలేదా.?- ప్రచారంలో వెనకంజలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి

## - బిజెపి మాజీ మంత్రి కిషన్ రెడ్డి చేసింది శూన్యమే అంటూ ప్రచారం

**తార్నాక (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి తిగుళ్ల పద్మారావు గౌడ్ గెలిచే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ నుండి ఉన్న దానం నాగేందర్ బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఆయన పైన ప్రజలు ఆగ్రహంగా ఉన్నారు. ఇక మాజీ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఐదేళ్లు మంత్రిగా ఉన్న పార్లమెంట్ నియోజకవర్గానికి చేసింది శూన్యం అని ఆయన ఎలాంటి అభివృద్ధి చేయలేదని రాష్ట్రానికి రావలసిన నిధులను సైతం తీసుకురావడంలో పూర్తిగా విఫలం చెందారన్న ఆరోపణలు ఉన్నాయి. కేంద్ర మంత్రిగా ఉండి నియోజకవర్గానికి ఎలాంటి అభివృద్ధికి చేయలేదు చివరికి రైల్వే స్థలాలలో ఉన్న దేవాలయాల అభివృద్ధికి కూడా ఆయన కృషి చేయలేదు దేవాలయాల కమిటీ సభ్యులు వెళ్లి అడిగిన సహకరించలేదని ప్రజలు ఆగ్రహంగా ఉన్నారు. ఇదే కాకుండా బిజెపి పార్టీ కార్యకర్తలను నాయకులను ఏ రోజు పట్టించుకున్న పాపాన పోలేదని కేవలం ఎన్నికలు సమీపించిన నేపథ్యంలోనే ఆయన హడాహుడి తప్ప చేసింది ఏమీ లేదని ఎట్టి పరిస్థితిలో కిషన్ రెడ్డికి ఓటమి తప్పదని ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఇక గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉంది అందులో భాగంగానే గత అసెంబ్లీ ఎన్నికలలో పూర్తిస్థాయిలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు పొందిన సంగతి అందరికీ తెలిసిందే.



ఇప్పుడు ఎంపీ అభ్యర్థి కూడా ప్రస్తుత సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ కావడంతో ఆయనకు రాష్ట్రవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు ఉన్నాయి. దానితో పాటు రాష్ట్ర మంత్రిగా ఆయన బాధ్యతలు నిర్వహించారు ఇవి చూసుకుంటే పద్మారావు గౌడ్ గెలిచే అవకాశాలే చాలా ఉన్నాయని ఆయన గెలుపు తథ్యమని బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు బాహాటంగా తెలుపుతున్నారు. అదే కాకుండా ఏదైనా సమస్య ఉన్న పద్మారావు గౌడ్ దృష్టికి తీసుకెళ్తే దానిని తీర్చే వరకు నిద్రపోడని ప్రజల సమస్యని తన సమస్యగా భావించి తీర్చడంలో ముందుంటాడని ఇవన్నీ చూసుకుంటే పద్మారావు గౌడ్ గెలవడం తథ్యం అనిపిస్తుంది. ప్రస్తుత అభ్యర్థులు ముగ్గురిలో కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీ మధ్యనే పోటీ నడుస్తుంది. బిజెపి అభ్యర్థి అయిన కిషన్ రెడ్డి కి మాత్రం ప్రజలు ఆశించిన స్థాయిలో సహకరించడం లేదు ఆయన ఓటమి తప్పదు అన్నట్లుగా సూచనలు కనపడుతున్నాయి. ప్రజల తీర్పు ఎలా ఉంటుందో వేచి చూడాలి

# 400 మంది మహిళలపై ప్రజ్వల్ అఘాయిత్యం

**- ఇంతలా చేసిన వాడికి ఓటెందుకు వేయాలో అడగండి**

**- ఎన్నికల ప్రచారంలో రాహుల్ పిలుపు**




**శివమొగ్గ (ప్రశ్న న్యూస్):** మాజీ ప్రధాని దేవెగౌడ మనవడు, హాసన ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ పై రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. దాదాపు 400 మంది మహిళలపై ప్రజ్వల్ అఘాయిత్యానికి పాల్పడ్డాడని , వారి వీడియోలు చిత్రీకరించాడని అన్నారు . అటువంటి వ్యక్తికి ఓట్లు వేయాలని కోరిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ దేశ మహిళలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. శివమొగ్గలో జరిగిన ఎన్నికల ప్రచారసభలో పాల్గొన్న ఆయన ప్రజ్వల్‌ను మోస్ట్ రేపిస్ట్‌గా పేర్కొన్నారు. ‘ ప్రజ్వల్ రేవణ్ణ 400 మంది మహిళలపై అఘాయిత్యానికి పాల్పడి , వారి వీడియోలు చిత్రీకరించాడు. ఇది సెక్స్ కుంభకోణం కాదు. ఇది అతిపెద్ద అత్యాచార సంఘటన. ఓట్ల గురించి వాళ్లు అడుగుతున్నప్పుడు ప్రజ్వల్ ఏం చేశాడో ప్రతీ మహిళ తెలుసుకోవాలి. అతడి గురించి ప్రధానికి ముందే తెలుసు. అటువంటి వ్యక్తికి కర్ణాటక వేదికగా మోడీ మద్దతు పలికారు‘ అని రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రజ్వల్ ఒక మాస్ రేపిస్ట్ అని బీజేపీకి చెందిన ప్రతీఒక్క నేతకు తెలుసునని రాహుల్ ఆరోపించారు. అయినప్పటికీ అతడికి మద్దతు పలకడమే కాకుండా అతడి పార్టీతో పొత్తు పెట్టుకున్నారని విమర్శించారు. అటువంటి వ్యక్తికి ప్రచారం చేసినందుకు గాను దేశంలో ప్రతీ మహిళకు ప్రధాని మోడీ , అమిత్‌షా సహా బీజేపీ నేతలు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ, ఎమ్ఎల్ఏ రేవణ్ణపై లైంగిక దౌర్జన్యం అభియోగాలపై కేసు నమోదైంది. దీనిపై పూర్తిస్థాయి విచారణ చేపట్టేందుకు కర్ణాటక ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్ ) ఏర్పాటు చేసింది. కేసు విచారణకు హాజరు కావాలని వీరిద్దరికీ సిట్ ఇప్పటికే నోటీసులు జారీ చేసింది. వారం రోజుల సమయం కావాలని ప్రజ్వల్ చేసిన విజ్ఞప్తిని తోసిపుచ్చిన దర్యాప్తు బృందం , ఆయనపై తాజాగా లుక్‌అవుట్ నోటీస్ జారీ చేసింది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588